అమృతాంజనేవారి
శ్యామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 351 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 27-3-1959 Reg. No. M. 1118 6 పుటలు 1 నయాపైసలు

రు 24 కోట్లు అదనపుఖర్చుకు శాసనసభలో అనుబంధపు బడ్జెట్

యంగ్ యండిట్టు కౌన్సిల్ ఆధ్వర్యంలో భారత యువకబృందం అమెరికాలో పర్యటిస్తున్నారు. వీరు వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. టి. కెన్సన్‌కు సుభాషితాన్ని మూడుగంగా పూలమాలవేశారు.

58-59 సంవత్సరానికి ఇది రెండవ ప్రతిపాదన

నాగార్జునసాగర్‌కు రు 1½ కోటి, కె.సి. కాల్వకు రు 50 లక్షలు

వాటాలకొనుగోలుకు 78 లక్షలు కేటాయింపు

300 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిమిత్తం రు 210 లక్షలు ఖర్చుచేయ నిర్ణయం

హైదరాబాదు, మార్చి 26: ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఇవ్వాళ శాసనసభలో 1958-59 లో అదనపు ఖర్చుల నిమిత్తం పెట్టుబడి కాతాను రు 16,33,37,900 లు కలుపుకొని రు 24,36,89,400 లకు అనుబంధపు అంకనాలను ప్రతిపాదించారు.

ఈ సంవత్సరం అదనపు ఖర్చుల కోసం మంత్రిగారు శాసనసభకు రావటం ఇది రెండవసారి 1958 డిసెంబరులో శాసనసభ ఒకసారి అనుబంధ వదులను ఆమోదించారు.

ఇప్పుడు ఈ అనుబంధ అంకనాలను ప్రతిపాదిస్తూ దీనిలో కొత్త కార్యక్రమాలే గాక లోగడ సభకాదు మంజూరు చేసిన పెంకాలకు మించి అంతిక ఖర్చులు కూడా చేరి వున్నాయని ఆర్థిక మంత్రి చెప్పారు.

కడన అనుబంధ అంకనాలు 81 శీర్షికల క్రింద వున్నాయి. వానిలో రెండు చార్జిడ్ వద్దులుకూడ వున్నాయి. ప్రభుత్వం ఇచ్చే అప్పులు, అడ్వాన్సుల నిమిత్తము రు 1,00,81,400 లు కూడా ఈ అంకనాలలో వున్నాయి. జడ్జిటులేటు యింపులకు అనుగుణంగా అయిన నికర ఖర్చు ఈ అంకనాలలో కనబడదు. కనబడదు. రైల్వే స్టీల్ పర్చేజింగు అయిన రు 1,44,500 లను భారత ప్రభుత్వం తిరిగి ఇచ్చేశారు. అదేవిధంగా విద్యా మంత్రుల్లోని నిరుద్యోగ నిర్మూలనం, ప్రాథమిక విద్య క్రింద అయిన రు 5,68,900 లు కూడ కేంద్రంనుండి ముదరావుపొయాయి. సుగాలీలకు కేటాయించిన మొత్తం కేంద్ర పథకాల క్రింద అయిన మొత్తం (యెరుకల యూనాదిను గా లీలకు రు 4,88,000 లు, విముక్తజాతులకు రు 85,100 లు కేంద్రం నుండి వచ్చే మొత్తాలే.

విద్యుచ్ఛక్తి పద్దుపై అదనపు ఖర్చు

పర్గీకరణలో మార్పుల ఫలితంగా మరికొన్ని నందర్భాలలో అదనపు గ్రాంటుల అవసరం కలిగింది. విద్యుచ్ఛక్తిక్రింద మొత్తం రు 10.88 కోట్లు చూపించారు. అందులో బడ్జటులోని అంకెకుమించి నికరంగాఅయిన ఖర్చు రు 2.16 కోట్లు మాత్రమే.

ప్రణాళిక కేటాయింపులు ఐదోవంతు హెచ్చింపు

ప్రణాళికా కేటాయింపులకు సంబంధించినంతవరకు వర్తమాన సంవత్సరంలో బడ్జటు అంచనాలకు అదనంగా 20% (విద్యుచ్ఛక్తికి సంబంధించినంతవరకు 25%) ఖర్చుచేయవచ్చని ప్రభుత్వం శాఖాధిపతులకు పుత్తర్వులు పంపింది. అందువలన బడ్జటులోలేని కొత్త పథకాలు కొన్ని వచ్చాయి. అల్లాంటి పథకాలకు గత డిసెంబరులో రు 200 లు చొప్పున నామమాత్రంగా గ్రాంటు తీసుకోవటం జరిగింది. లోగడ మంజూరైన ప్రణాళిక పథకాలక్రింద 20% హెచ్చింపు వలన ఖర్చుపెంచవలసి వచ్చింది. తత్ఫలితంగా ఆయా అదనపు ఖర్చుల మొత్తంకూడ ఈ అనుబంధ అంకనాలలో చేరాయి.

ప్రణాళికేతర పథకాలకు సంబంధించినంతవరకు 1957 జనవరిలోనే బడ్జటు కేటాయింపులకు మించి ఖర్చు చేయకూడదంటూ కాఖాధిపతులకు ప్రభుత్వం పుత్తర్వులు జారీచేసి వున్నారు. అయినా కొన్ని శాఖల అదనంగా ఖర్చు అయింది.

ఆర్థికమంత్రి ప్రతిపాదించిన 1958-59 అనుబంధ అంకనాలలో ఈ క్రింది పథకాలు వున్నాయి.

కె. సి. కాల్వకు నాగార్జునసాగర్‌కు

హైదరాబాదులో ఆధునిక పద్ధతుల్లో మంచు ప్రదర్శనశాల ఏర్పాటుకు రు. 2 లక్షలు, ఈ మొత్తమును స్థల సేకరణకు, ఇతర ఖర్చులకు వినియోగించారు. రు 50,97,900 లు కె. సి. కాలవ అభివృద్ధి నిమిత్తం రు 17 లక్షలు మూసీ ప్రాజక్టుకోసం ఏర్పాటైంది. అరణియార్ ప్రాజక్టు క్రింద భూమికి పరిహారం చెల్లింపుకు రు 28,46,000 లు, గద్వాల కర్నూలు ఉట్నూరులలో జాతీయ నీటి సరఫరా పారిశుధ్య పథకాలకు రు 4 లక్షలు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ పొత్యక్రంథాల నిమిత్తం రు 7,785,800 లు సింగరేణి బొగ్గులనుల్లో వాటాలు కొనేందుకుగాను రు 6కోటిలక్షలు, ప్రాగా టూల్సు కార్పరేషన్ వాటాలకొనుగోలుకు రు17,75,000 కేటాయించారు. హైదరాబాదు అల్వీన్ మోటల్ పర్కుల్లో వాటాలు తీసుకునేందుకు ప్రభుత్వం కూడ మాత్రంగారు 100 లు గ్రాంటు కోరింది.

హైదరాబాదు చేనేత కేంద్ర సహకార సంఘానికి ఇచ్చిన రు 5 లక్షుల అప్పునూ సంఘంవాటాధనంగా మార్చాలనికూడ ప్రభుత్వంవారు నిశ్చయించారు.

నాగార్జునసాగర్ ప్రాజక్టుకింద పని జోరు తగ్గకుండా వుండేందుకుగాను ప్రభుత్వం అదనంగా రు 1,51,40,700 లను రాష్ట్రనిధినుండి ఏర్పాటుచేసింది. మొదట బడ్జటులో ఈ ప్రాజక్టుకు రు 7 కోట్లు కేటాయించారు. గోదావరి ఉత్తర కాలవ ప్రాజక్టు నిర్మాణాలకు రు 18 లక్షలు కోరారు. ఇందువలన చెలమీద పైర్లకు నీరు సరఫరా అయి, కడెం డాము నిర్మాణానికి పరికరాలను సమకూర్చుకోవీలు ఏర్పడుతుంది.

భద్రాద్రి వంతెనకు 5 లక్షలు

భద్రాచలంవద్ద గోదావరి మీద వంతెన నిర్మాణానుకు రు 5 లక్షుల కేటాయించారు.

వర్తమాన సంవత్సరం తెలంగాణాలో వంద గ్రామాలకు, ఆంధ్రలో రెండు వందల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే నిమిత్తం రు 210 లక్షుల ఏర్పాటుచేశారు. అనుబంధపు అంకనాలలో అదనంగా 5 లక్షుల వంతాయతీల అభివృద్ధికోసం అని చూపించారు.

మూర్కో, మార్చి 25: ప్రపంచ పర్యటన చేసున్న నమితి కార్యదర్శి శ్రీ జాగ్ హామర్‌షెల్డ్ నేటిరాత్రి ఇక్కడికి చేరుకొన్నారు.

పాకిస్తాన్‌లో రాడార్ వ్యవస్థ

అమెరికాచే ఏర్పాటు: నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 26: అమెరికా, పాకిస్తాన్‌లో ఒకచోట్ల మొత్తం రాడార్ వ్యవస్థను, నెలకొల్పుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ఒడియార్ ప్రశ్నకు సమాధానంగా ప్రధాని పైవిషయాన్ని చెల్లడించారు.

లండన్, మార్చి 26: అధికారుల సమావేశంలో తక్కువకూలీకి కొన్ని పాశ్చాత్య వర్గాల సంఖ్యగా అమెరికా వారు సహాయాలు చేస్తున్నారని మూర్కో కేడియా కింద శాంతి ప్రకటించింది.

కైరో బాగ్దాద్‌లతగదాలో నాసర్‌కు చెహాబ్ మద్దతు

ప్రత్యామ్నాయంగా లెబనాన్‌కు అమెరికా ఆర్థికసహాయం

వెయిరూట్, మార్చి 25: సంయుక్త అరబ్ రిపబ్లిక్‌కు, ఇరాక్‌కు ప్రస్తుతం నడుస్తున్న తగాదాలో, లెబనాన్ సంయుక్త అరబ్ రిపబ్లిక్‌ను సమర్థించడానికి అంగీకరించినట్లు నేడు నాసర్, చెహాబ్‌ల సమావేశం అనంతరం రాజకీయ పరిశీలకులు చెప్పారు.

సిరియా భూభాగంమీదుగా సరకుల రవాణాపై ప్రస్తుతంవున్న నిర్బంధాలను తొలగించడానికి అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు మాట ఇచ్చారని దానికి బదులుగా, ఇరాక్‌తో వివాదంలో నాసర్‌ను సమర్థించడానికి లెబనాన్ అధ్యక్షుడు శ్రీ చెహాబ్ వాగ్దానంచేశారని ఈ పరిశీలకులు చెల్లడించారు.

ఈ వివాదంలో లెబనాన్ తోడ్పాటు సంపాదించడానికి శ్రీ నాసర్ ప్రయత్నిస్తున్నారని, ఇందుకే వీరి సమావేశం ఏర్పాటైందని ఇక్కడి పరిశీలకులు కొందరు భావిస్తున్నారు. అయితే ఈ ఉభయదేశాల అధినేతలు సమావేశం కావాలని లెబనాన్ పత్రికలు చాలాకాలంగా విజ్ఞప్తి చేస్తున్నవి. సిరియా భూభాగం మీదుగా సరకుల రవాణాపై ఉన్న నిర్బంధాల మూలంగా లెబనాన్ ఆర్థికంగా దెబ్బతింటూ ఉండడమే దీనికి కారణం.

అమెరికా సహాయం

కమ్యూనిజమ్‌తో పోరాటంలో సంయుక్త అరబ్ రిపబ్లిక్‌ను బలపరచమని అమెరికా ప్రభుత్వం లెబనాన్‌ను కోరినదని, దానికి బదులుగా లెబనాన్ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణానికి పెద్ద మొత్తం ఋణంగా ఇవ్వడానికి అమెరికా సమ్మతి తెలియపరచినదని 'అల్ అహ్రామ్' పత్రిక ప్రకటించినది. ఈ పత్రిక సంయుక్త అరబ్ రిపబ్లిక్‌కు విరుద్ధమైనది.

నాసర్, చీహాబ్‌ల చర్చలు సమాప్తి

ఆర్థిక వివాదాల సత్వర పరిష్కారానికి నిర్ణయం

వెయిరూట్, మార్చి 26: ఉభయ దేశాలమధ్య ఉన్న ఆర్థిక వివాదాలను ఇంకా కాలవిలంబనమేమీ చేయకుండా పరిష్కరించవలసినదని తమప్రభుత్వాలను ఆదేశించినట్లు సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్, లెబనాన్ అధ్యక్షుడు జనరల్ ఫువాద్ చీహాబ్ నేటి రాత్రి సంయుక్తంగా ప్రకటించారు.

ఉభయులు ఈవేళ సిరియా, లెబనాన్‌ల సరిహద్దులో కలుసుకొని మూడు గంటలసేపు చర్చలు జరిపారు. ఈ సంగతి మొదట లెబనాన్ ప్రధాని శ్రీ రషీద్ కరామీ చెల్లడి చేశారు.

ఉభయదేశాలమధ్య సోదర సంబంధాలను సహకారాన్ని పెంపొందించవలసిన అవసరం ఉన్నదని తాము దృఢంగా విశ్వసిస్తున్నట్లుకూడా శ్రీ నాసర్, జనరల్ చీహాబ్ ప్రకటించారు.

అరబ్ రిపబ్లిక్, ఇరాక్‌ల సాంస్కృతిక సంధి రద్దు

కైరో, మార్చి 25: క్రిందటి ఏడాది జూలై విప్లవం అనంతరం సంయుక్త అరబ్ రిపబ్లిక్‌తో జరుపుకొన్న సాంస్కృతిక సంధిని ఇరాక్ ప్రభుత్వం రద్దుచేసినదని, ఈ జిప్సు సాంకేతిక విద్యాసంఘం బాగ్దాద్ దర్శించడానికి అనుమతి నిరాకరించినదని ఈజిప్టు వార్తాపత్రిక 'అల్ అహ్రామ్' నేడు ప్రకటించినది.

ఈ సందర్భంలో సంయుక్త అరబ్ రిపబ్లిక్ విద్యాశాఖకు ఇరాక్ విద్యాశాఖ తంతిద్వారా పంపిన సందేశంలో ఇలా ఉన్నదట: "మీ ప్రతినిధి వర్గాన్ని బాగ్దాద్‌కు పంపవద్దు. ప్రస్తుతంలో మేము వారికి స్వాగతమివ్వము. వారితో చర్చలను అనిర్ణీతంగా వాయిదావేయడానికి నిశ్చయించాము. సమావేశానికి నిశ్చయించిన చర్చనీయాంశాన్ని రద్దుచేయడానికికూడా నిశ్చయించాము."

ఆంధ్ర శాసనసభ సభ్యుని అరెస్టు

జామీనుపై విడుదల

హైదరాబాదు, మార్చి 27: ఆంధ్రప్రదేశ్ శాసన సభలో సోషలిస్టు సభ్యుడు శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరావును, శాసన సభ్యుల హాస్టలులో అరెస్టుచేసి అతర్వాత జామీనుపై విడుదల చేశారని ఇవ్వాళ శాసనసభలో సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు చెల్లడించారు.

ఐ. పి. సి. 499 (పరువు నష్టానికి సంబంధించినది.) సెక్షనుక్రింద ఈ అరెస్టు జరిగింది. పద్మనాభరావు హైదరాబాదులోని 'సమత్ కి' వారపత్రిక సంపాదకుడు.

హైద్రాబాద్‌లో అణుశక్తి సంస్థ

లోక్‌సభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 26: ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో హైదరాబాదు వద్ద ఒక అణుశక్తి పరిశోధన సంస్థను నెలకొల్పే విషయమై అంతకంటే ఎక్కువగా ఎలాంటి నిర్ణయం జరగలేదని, శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ సంస్థ నిర్వహణా బాధ్యతను స్వీకరించటానికి ఉస్మానియా విశ్వవిద్యాలయము అంగీకరిస్తే, యీ సంస్థకు సహాయంచేసే విషయమై ఆలోచించటానికి ఏలాంటుందని అణుశక్తి శాఖ విశ్వవిద్యాలయానికి వ్రాసినట్లు ప్రధాని తెలిపారు. తన ఆవరణలో యీ సంస్థకు కావలసిన స్థలాన్ని యివ్వటం మినహా మరేవిధమైన బాధ్యతనుగానీ స్వీకరించలేనని విశ్వవిద్యాలయం చెప్పింది. అంతటితో యీ విషయం నిలిచిపోయింది' అని శ్రీ నెహ్రూ వివరించారు.

అణుశక్తి పరిశోధనపై ఎలాంటి పరిశోధన కేంద్రాన్నిగానీ, తేక సంస్థనుగానీ ఏర్పాటుచేయటానికి ఎంతో ద్రవ్యము, ఎంతో ఉన్నత అర్హతలు గల సాంకేతిక నిపుణులు అవసరమనీ, యివన్నీ కనిపించేవరకు, దీనిని గురించి ఖచ్చితంగా ఎవరూ ఏమీ చెప్పలేరని ప్రధాని అన్నారు.

బ్రిటన్ అమెరికాల వ్యాపారం

పరస్పరాదారానికి సమ్మతి

వాషింగ్టన్, మార్చి 26: బ్రిటన్ అమెరికాల వ్యాపారంలో పరస్పర అధారసిద్ధాంతానికి తాను, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలను, అంగీకరించామని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ చెప్పారు.

ఇరాక్ వైదొలగినా బాగ్దాద్ కూటమి పనిచేస్తుంది

లండన్, మార్చి 26: బాగ్దాదు సైనిక ఒప్పందం నుంచి ఇరాక్ వైదొలగినప్పటికీ ఈ కూటమి పని యథాప్రకారం కొనసాగుతుందని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

కొద్దిమాసాలుగా ఇరాక్ ఈ కూటమి వ్యవహారాల్లో ఉత్సాహంగా పాల్గొనటంలేదన్న విషయాన్ని వీరు పేర్కొన్నారు.

తుకేర్‌గ్రాం పునరాక్రమణకు సైనికచర్య తగదు

ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 26: తుకేర్ గ్రామ్ ప్రస్తుతం పాకిస్తాన్ సైన్యాల ఆక్రమణలో ఉన్నది. దానిని తిరిగి భారత దేశానికి అప్పగించడానికి జరుపుకొన్న ఒప్పందాన్ని పాకిస్తాన్ అమలుపరచక పోయినప్పటికీ తుకేర్ గ్రామ్‌ను తిరిగి వశపరచుకొనడానికి సైనికచర్య జరపడం మంచిదికాదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ప్రకటించారు.

"ఇకముందు జరిగే సంఘటనలపైన, పాకిస్తాన్ చేతలపైన, మనం చేసే పనుల మీద ఈ వ్యవహారం ఆధారపడి ఉన్నది" అని ఆయన అన్నారు.

భారతదేశం తనకు చెందిన ప్రాంతాన్ని పునరాక్రమించుకొనడానికి సైనికచర్య ఎందుకు జరపలేదని తాళవేలోక్ సభలో కలువుకు సభ్యులు సూటిగా ప్రశ్నించారు. దానికి పై విధంగా సమాధానం చెబుతూ, తుకేర్ గ్రామ్ గురించిన వివాదాన్ని మధ్యవర్తుల నిర్ణయానికి విడిచిపెట్టే ప్రసక్తి ఎంతమాత్రమూ లేదని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

మొదట తుకేర్ గ్రామ్ గురించి శ్రీ హీం బారువా చేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, భారత పాకిస్తానుల ప్రధాన మంత్రులు జరుపుకొన్న ఒప్పందాన్ని పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి త్రోసి పుచ్చినందుకు పాకిస్తాన్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తరఫున తీవ్రమైన ఆందోళన తెలియపరచమని ఆ దేశంలోని భారత హైకమిషనరును ఆదేశించినట్లు విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ చెప్పారు. తుకేర్ గ్రామ్ నుంచి పాకిస్తాన్ సైన్యాలను ఉపసంహరించడానికి, ఈ సందర్భంలో ఉభయదేశాల ప్రధానులు జరుపుకొన్న ఒప్పందాన్ని అమలు పరచడానికి సత్వరమే చర్యలు జరపమని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరవలసిందని కూడా హైకమిషనరును ఆదేశించడమైనది.

తుకేర్ గ్రామ్ భారతదేశానికి చెందినదంటూ శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనను పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఖండించిన సంగతిని శ్రీ బారువా ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చారు.

"తుకేర్ గ్రామ్‌నుంచి పాకిస్తాన్ సైన్యాలను ఉపసంహరించడం జరుగుతుందని పాకిస్తాన్ ప్రధాని ఖండితంగా చెప్పారు. ఆ ప్రకటనదృష్ట్యా అవసరమైతే సాయుధబలం ఉపయోగించి అయినా అక్కడినుంచి పాకిస్తాన్ సేనలను వెళ్లగొట్టడానికి ప్రభుత్వం సంకల్పించినదా" అని శ్రీ బారువా ప్రశ్నించారు.

బలం ప్రయోగించే సంకల్పం లేదు

శ్రీ నెహ్రూ: ప్రస్తుత పరిస్థితిలో ఇందుకు బలం ప్రయోగించాలని మేము కోరడం లేదు.

శ్రీ మహావీర్ త్యాగి: ఆ ప్రాంతాన్ని శత్రువులు ఆక్రమించుకొని ఉన్నప్పుడు ఎందువల్ల ప్రయోగించరాదు?

శ్రీ నెహ్రూ: గౌరవనీయుడైన సభ్యుడు శాస్త్రీయ విషయం ఏమైనా చర్చిస్తున్నారా? లేక ఆచరణసాధ్యమైన విషయం గురించి మాట్లాడుతున్నారా?

ఇది విధానానికి సంబంధించిన విషయమని శ్రీ త్యాగి అన్నారు.

దండయాత్ర అవుతుంది

శ్రీ నెహ్రూ: ఈ తుకేర్ గ్రామ్ విషయంలో సైనికచర్య జరపాలని మేము కోరడం లేదు. దానికి కారణం ఒకటే. ఇది స్పష్టంగా చెప్పకతప్పదు. తుకేర్ గ్రామ్ వైపర్గిక పరిస్థితి దృష్ట్యా దానిని పునరాక్రమించుకొనడానికి సైనికచర్య జరపవలసి వస్తే పాకిస్తాన్‌పై పెద్దఎత్తున దండయాత్రకు పూనుకొనవలసివస్తుంది. ఇది సరిహద్దులకు సంబంధించిన చిన్నసమస్య ఏ మీ కాదు. పాకిస్తాన్‌పై పెద్దఎత్తున దాడి ప్రారంభించవలసిన పరిస్థితి ఏర్పడినప్పుడు దానిని గురించి నిదానంగా ఆలోచించవలసి ఉన్నది.

ఈ వివాదం అంతటిని మధ్యవర్తి నిర్ణయానికి విడిచే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా అని శ్రీ ఎ. వి. బాజపేయీ ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: ఈ విషయాన్ని విశదపరచడం అవసరం. ఏ వ్యవహారాన్ని అయినా పరిశీలించేటప్పుడు మనం ఉన్నతమైన సిద్ధాంతాలతో ముడిపెట్టడం మంచిదికాదు. ఏమంటే లోగడ అనవసరమని తోచిన సందర్భాలలో మనం సైనికచర్య జరిపాము. అల్లాంటి సందర్భాలు ఏర్పడితే ఇకముందుకూడా సైనికచర్య జరుపుతాము. అయితే సైనికచర్య గురించి ఆలోచించేముందు శాంతియుతంగా దానిని పరిష్కరించుకొనడానికి ప్రయత్నిస్తాము. ఈ తుకేర్ గ్రామ్ వ్యవహారంకుసంబంధించినంతమట్టుకు మనతో జరుపుకొన్న ఒప్పందాన్ని పాకిస్తాన్ అమలుపరచక పోయినప్పటికీ పెద్ద యెత్తున సైనికచర్య జరపడం మంచిదికాదనే నిర్ణయానికి వచ్చాము.

భూమిచుట్టూ రేడియో ధార్మికశక్తి వలయం

అమెరికాసృష్టి: 4 వేలమైళ్ల ఎత్తు వరకూ వ్యాపించి ఉన్నదట

సహజసిద్ధంగా భూమిని ఆవరించి ఉన్న రేడియో ధార్మికవలయంకంటె, యిది ఇంకా దట్టంగా ఉందని వీరు తెలిపారు.

ఇటీవలి ప్రాజెక్టు ప్రయోగంపై ప్రభుత్వం ప్రకటించిన నివేదికలో సైనిక సంబంధమైన అంశాలను గురించి ప్రస్తావించలేదు. ఈ ప్రయోగ ఫలితాలను చాలా రహస్యంగా ఉంచారు.

ఈ ప్రయోగాలకు సంబంధించిన శాస్త్రీయ విషయాలు, అంతర్జాతీయ భూభౌతిక కార్యక్రమంలో మహత్తరమైన విజయాలని చాలామంది భావిస్తున్నారు.

అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ శాస్త్రీయ సలహా సంఘము, జాతీయ విజ్ఞాన శాస్త్రాల పరిషత్తుకు చెందిన అంతర్జాతీయ భూభౌతిక సంఘాలు యీ నివేదికను కూపొందించాయి.

అణుధార కొలతను ప్రయోగించిన నాకౌదేశం, 41 డిగ్రీల దక్షిణఅక్షాంశం వద్ద ఉన్నట్లు గుర్తించబడిందని యీ నివేదిక చెల్లడించింది.

హైదరాబాదులోని జూబ్లీహాల్లో కేంద్ర ఆదాయ పౌరవ్యయాల మంత్రి డాక్టర్ గోపాలరెడ్డి 21 వ తేదీన అ. భా. పశుసంపదుల మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తున్నారు.

ఏలూరు... శ్రీ లీలా మహల్‌లో
2 వ వారము ప్రదర్శింపబడుచున్నది.
సిసిల్ బి. డి. మిల్లీస్
'ది టెన్ కమాండ్‌మెంట్స్'
రోజూ 2 ఆటలు మాత్రమే. సాయంత్రం 5 కొలి రాత్రి 9-30 కొ.
27 శుక్ర, 29 ఆదివారములు, ఉదయము 9 కొలి ఆటలు కలవు.
ప్రతిరోజూ ఉదయం 9 కొలి 12 కొలి మధ్య అడ్వాన్సు బుకింగు

దక్షిణ రైల్వే

1959 ఏప్రిల్ 1 వ తేదీనుండి త్రూ మరియు సెక్షనల్ కారేజి సర్వీసులలో మార్పులు, చేయుట హెచ్చు తరగతి వసతులు రద్దుచేయుట.

I. 1959 ఏప్రిల్ 1 వ తేదీనుండి యీ క్రింద తెలిపిన త్రూ మరియు సెక్షనల్ కారేజి సర్వీసులు ప్రవేశపెట్టబడును.

(1) నెం. 17, & 18 మద్రాసు–ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్ల వెంటను, వానికి కనెక్షన్ యిచ్చే బండ్ల వెంటను, ఇదివరకే మద్రాసు సెంట్రల్–హైదరాబాద్ మధ్య నడిచే ఒక మూడవ తరగతి కోచీగాక, మరొక మూడవ తరగతి కోచీకూడా నడుచును.

(2) నెం. 219 & 220 బెంగుళూరు–మిరాజ్ ప్యాసింజెర్ల వెంట బెంగుళూరు సిటీ–హుబ్లీ మధ్య ఒక మూడవ తరగతి కోచీ నడుచును.

(3) నెం. 184 & 183 తిరుచ్చిరాపల్లి–తిండివనము పాసింజర్ల వెంట తిరుచ్చిరాపల్లి–విల్లుపురం మధ్య ఒకటవ, రెండవ తరగతులుగల రై–కాంపోజిట్ కోచ్ మరియు ఒక మూడవ తరగతి కోచి నడుచును.

II. 1959 ఏప్రిల్ 1 వ తేదీనుండి త్రూ మరియు సెక్షనల్ కారేజి సర్వీసులలో యీ క్రింద తెలిపిన మార్పులు చేయబడినవి.

(1) నెం. 19 మద్రాసు–కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ మరియు నెం. 312 కోలార్పేట–మద్రాసు పాలెంజర్ల వెంట మద్రాసు సెంట్రల్–కోలార్పేట మధ్య నడుచుచున్న ఒక మూడవ తరగతి కోచీకి బదులుగా నెం. 19 & 20, మద్రాసు–కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్‌ల వెంట ఒక మూడవ తరగతి కోచీ మద్రాసు సెంట్రల్–ఈరోడ్ మధ్య నడుచును.

(2) నెం. 19 & 20 మద్రాసు–కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్‌ల వంట మద్రాసు సెంట్రల్–సేలం మధ్యపోవు ఒక మూడవ తరగతి కోచి యికమీద నెం. 5 & 6 మద్రాసు–మెట్టుపాలియం ఎక్స్‌ప్రెస్‌లవెంట పోవును. మద్రాసు సెంట్రల్ నుండి–సేలమునకు నెం. 5 & 6 మద్రాసు–మెట్టుపాలియం ఎక్స్‌ప్రెస్‌లవెంట ఒకటవ, రెండవ, మూడవ తరగతి వసతులతో పోవుచున్న ఒక బై కాంపోజిట్ కోచి కాకుండా యీ మూడవ తరగతి కోచీకూడా పోవును.

(3) మొదటి, రెండవ, మూడవ తరగతి వసతులుగల కాంపోజిట్ కోచ్, మరియు ఒక మూడవ తరగతి కోచీకుమారుగా, మెట్టుపాలియం–బెంగుళూరు సిటీకి మధ్య నెం. 6 & 5 మెట్టుపాలియం మద్రాసు–ఎక్స్‌ప్రెస్‌లు, 20 & 19 కొచ్చిన్–మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లు, 25 & 26 కోలార్పేట–బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌లవంట ఒక మొదటి, మూడవ తరగతి వసతులుగల ఒక కాంపోజిట్ కోచియూ, ఒక మూడవ తరగతి కోచీ–లగ్ జ్ బ్రేక్ వాన్‌గదియు–లా రెండున్ను నడుచును.

(4) నెం. 4 & 3 మద్రాసు–హౌరా మెయిళ్ళ వెంటను, 401 & 410 రేపల్లి–గుంటూరు పాసింజెర్ల వెంటను, ఒక మొదటి, రెండవ, మూడవ తరగతుల కాంపోజిట్ కోచీకి మారుగా ఒక మొదటి, మూడవ తరగతి కాంపోజిట్ కోచీ నడుచును.

(5) రెండు మూడవ తరగతి కోచీలకు బదులుగా, ఒక మూడవ తరగతి కోచీమాత్రమే మద్రాసు సెంట్రల్ – హౌరాలామధ్య నెం. 17, & 18 మద్రాసు–ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్‌ల వెంటను, 46 & 45 హైదరాబాద్–హౌరా ఎక్స్‌ప్రెస్‌ల వెంటను నడుచును.

(6) నెం. 220 & 219 మిరాజ్ బెంగుళూరు పాసింజర్ల వెంటను నెం. 281 & 282 అరిసికెరె–మైసూరు ప్యాసింజర్ల వెంటను హుబ్లి–మైసూరు మధ్యపోవు ఒక మొదటి, రెండవ, మూడవ తరగతి బై–కాంపోజిట్ కోచీ, యికమీద నెం. 202 & 201 పూనా – బెంగుళూరు మెయిళ్లు వెంటనూ, నెం 281 & 282 అరిసికెరె–మైసూరు పాసింజర్ల వెంటనూ నడుచును.

(7) నెం. 201 & 202 బెంగుళూరు – పూనా మెయిలుబండ్లు, 298 & 299 వీరూరు – తలగుప్ప పాసింజెర్ల వెంట బెంగుళూరుసిటీ తలగుప్ప మధ్య పోవుచుండిన ఒక మూడవతరగతి కోచీ – లగ్ జ్ అండ్ బ్రేకు గలది –, నెం. 219 & 220 బెంగుళూరు – మిరాజ్ ప్యాసింజర్లు మరియు 298 & 299 వీరూరు – తలగుప్ప పాసింజర్లు వెంటనడుచును.

(8) మద్రాసు ఎగ్మూరు – తిరుచందూరు మధ్య పోవుచుండిన ఒక మూడవ తరగతి కోచి యిదిమొదలు మదరాసు ఎగ్మూరునుండి తిరునల్వేలి వరకు నెం. 103 & 104 మద్రాసు – టూటికోరిన్ ఎక్స్‌ప్రెస్‌లు, నెం. 759 & 760 మనియాచి – తిరునల్వేలి పాసింజర్ల వెంట నడుచును.

(9) తెన్కాశి మరియు ధనుష్కోడి మధ్య నడిచే ఒక మూడవ తరగతి కోచి యిదిమొదలు మధురై మరియు ధనుష్కోడి మధ్య నెం. 785 మధురై – కారైకుడి పాసింజరు, 784 మూనామధురై – మధురై పాసింజరు, 107 & 108 మద్రాసు – ధనుష్కోడి పాసింజర్లు వెంట నడుచును.

(10) నెం. 105 & 106 మద్రాసు – తిరువేండ్రం ఎక్స్‌ప్రెస్‌ల వెంట మద్రాసు ఎగ్మూరు – పెంగోట మధ్య తిరుగు ఒక మూడవ తరగతి కోచి తిరువేండ్రం సెంట్రల్ వరకు పొడిగింపబడినది.

III 1959 ఏప్రిల్ 1 వ తేదీ నుండి యీ క్రింద తెలిపిన త్రూ అండ్ సెక్షనల్ కారేజి సర్వీసులు రద్దుచేయబడినవి :

(1) నెం. 712 & 709 క్విల్లెన్ తిరువేండ్రము సెంట్రల్, మరియు ఎర్నాకులం జంక్షన్ మధ్య నడుచుటకు పొడిగింపబడినవిగావు నెం. 109 & 110 మద్రాసు తిరువేండ్రం పాసింజర్లు. 712 & 709 క్విలన్ – ఎర్నాకులం పాసింజర్లు, వెంట తిరువేండ్రం సెంట్రల్ మరియు ఎర్నాకులం జంక్షన్ మధ్య నడుచు ఒక, మొదటి, మూడవ తరగతి బై – కాంపోజిట్ కోచియు, ఒక మూడవ తరగతి కోచియు, – లగేజ్, బ్రేకుగల ఒక మూడవ తరగతి కోచియు, రద్దుచేయబడినవి.

(2) నెం. 115 & 116 మద్రాసు – మధుర పాసెంజర్ పాసింజెర్ల వెంట మద్రాసు ఎగ్మూరు – తిరుచ్చిరాపల్లి మధ్య పోవు ఒక మూడవ తరగతి కోచి.

(3) నెం. 223 & 224 మైసూరు – హుబ్లి పాసింజర్లు, నెం. 1037 & 1038 బళ్లారి – రాయదుర్గం ప్యాసింజర్లు వెంట గుంతకల్లు – రాయదుర్గం మధ్య పోవు ఒక మూడవ తరగతి కోచి.

IV 1959 ఏప్రిల్ 1 వ తేదీ నుండి యీ క్రింది రైలుబండ్లలో హెచ్చు తరగతి వసతి రద్దుచేయబడినది.

రైలు నెం.	వివరము	రద్దుచేయబడిన తరగతి
1.	మద్రాసు–గుంటూరు ఒకటవ, మూడవ తరగతి కాంపోజిట్ కోచి నడిచే నెం. 401 & 410 బండ్లలో తప్ప గుంటూరు—తెనాలి – రేపల్లి బ్రాంచి లైనులోని అన్ని బండ్లలో	I, II తరగతులు
2.	బంగారపేట–మారికుప్పం బ్రాంచిలోని అన్ని బండ్లలో	I తరగతి
3.	పోరనూరు–నిలాంబూరు బ్రాంచిలోని అన్ని బండ్లలో	I తరగతి
4.	నెం. 543–544 ఒలవకోట–పోరనూరు పాసింజరు బండ్లు	I తరగతి
5.	నెం. 575, 576, 579, 580, 583, 584 తిరుచ్చిరాపల్లి–తిరుచిఫోర్టు పాసింజరుబండ్లులో	I, II తరగతులు
6.	నెం. 597, 598 తిరుచిరాపల్లి – కులిత లై పాసింజరుబండ్లులో	I, II తరగతులు
7.	నెం. 517, 518 జోలార్పేట – ఈరోడ్ నెం. 507 సేలం – కోయంబత్తూరు నెం. 508 ఈరోడ్–సేలం నెం. 511 కోయంబత్తూరు – పోరనూరు నెం. 58 పోరనూరు – ఈరోడ్ పాసింజరులో	I, II తరగతులు
8.	నెం. 261, 262 మచిలీపట్నం – దోనకొండ పాసింజరు రైళ్ళలో	I తరగతి
9.	నెం. 621, 622 తిరుచిరాపల్లి – మనపారై నెం. 685, 694 వాల్మీయాపురం–తిరుచిరాపల్లి పాసింజరు రైళ్ళలో	I, II తరగతులు
10.	నెం. 163, 164 తిరునల్వేలి–క్విలన్ ప్యాసింజరు బండ్లలో	I తరగతి
11.	నెం. 729, 797, 731, 730, 796, 798 తిరువందూరు పాసింజరుబండ్లులో	II తరగతి
12	నెం. 693, 692 తిరుచిరాపల్లి – లాల్‌గూడి పాసింజరు బండ్లలో	I తరగతి

18-3-59. చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

రష్యవార్తలు

జగ్గయ్యపేట

జగ్గయ్యపేట కేంద్రంలో స్కూల్ ఫైనల్ పబ్లిక్ పరీక్షలు ఈప్రాంత పాఠశాల ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలో జరిగినవి. జగ్గయ్యపేట, నడిగూడెం, పెనుగంచిప్రోలు, వత్సవాయి, కొనకంచి స్కూల్ ఫైనల్ విద్యార్థులు ఈ కేంద్రంలో పరీక్షలకు హాజరైనారు.

తుని

తుని పట్టణ జనసంఘానికి ఈకింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు శ్రీ మీర్జా నల్లపరాజు సూర్యనారాయణరాజు ఉపాధ్యక్షుడు శ్రీ వత్సవాయి బామనమూర్తిరాజు కార్యదర్శి–డాక్టరు అల్లంశెట్టి రామమోహనరావు సహాయ కార్యదర్శి–శ్రీ పి. లక్ష్మీ నరసింహమూర్తి కార్యవర్గ సభ్యులు–శ్రీయుతులు మందపాటి సత్యంరాజు, ఎ. రంగన్న, కె. రామలింగయ్య, జి. బుచ్చిరాజు, కె. బుల్లి గురువు సెట్టిగారలు.

విజయవాడ

శ్రీ సుదర్శన్ కంపెనీ ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ కె. రాజన్ అధ్యక్షతన ఈనెల 22 న జరిగింది. ఆంధ్ర సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసుంచి తొలగించిన 314 మంది కార్మికులను వెంటనే పనిలోకి తీసుకునే యేర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

కొయ్యలగూడెం

కొవ్వూరు, పోలవరం తాలూకాలలోని 20 గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదమండలి కార్యవర్గ సభ్యుడు శ్రీ కానింకి వెంకటరత్నం ఆయుర్వేద వైద్య విధానాన్ని ప్రోత్సహించి, ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పే కృషిలో సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

చిట్యాల

ఆనురతిని పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంలో శ్రీ తానింకి వెంకటరత్నం అధ్యక్షతన ఈనెల 16 న సభ జరిగింది. బాల కార్మికులపై మిఠాయి పంచిపెట్టారు.

ఆంధ్ర సిమెంట్ ఫ్యాక్టరీకార్మికుల సమ్మె

విరమణకు కార్మిక సంఘాధ్యక్షుని షరతు

విజయవాడ, మార్చి 26 : ఈ నెల 20 న ప్రారంభమైన ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె ఇంకా జరుగుతున్నది. కార్మికశాఖ అసిస్టెంట్ కమీషనరు అధ్యక్షతన ఫ్యాక్టరీ పాలకవర్గం ప్రతినిధులకూ, కార్మికుల ప్రతినిధులకూ మధ్య రాజీ సంప్రతింపులు జరుగుతున్నవి.

ఆంధ్ర సిమెంట్ ఫ్యాక్టరీలో రోజుకు మామూలుగా 600 టన్నుల సిమెంట్ తయారవుతూంటేది. ఇప్పుడు పగానికి సగం ఉత్పత్తిని తగ్గించారు కనుక పనినుంచి తగ్గించిన వారందరినీ మళ్ళీ పనిలోకి తీసుకోడం సాధ్యం కాదని ఫ్యాక్టరీ రెసిడెంట్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వెంకటరాజు చెప్పారు. ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలన్నింటినీ రాజీ సంప్రతింపులు జరుపుతున్న ఉద్యోగికి అందజేశారు. సంగతి సందర్భాలను కార్మికులకు నచ్చచెప్పి ప్రతిష్టంభనను పరిష్కరించవలసిన బాధ్యత ఆయనదేనని శ్రీ వెంకటరాజు అన్నారు.

కొంతమందిని పనినుంచి తొలగిస్తూ లోగడ జారీచేసిన ఉత్తరువులను ఫ్యాక్టరీ పాలకవర్గం మొదట రద్దు చేయడానికి అంగీకరించి, కార్మికుల ప్రతినిధులూ, పాలకవర్గం ప్రతినిధులూ, ప్రభుత్వ ప్రతినిధుల త్రైపాక్షిక సంఘం ఇచ్చే నిర్ణయానికి కట్టుబడి ఉండడానికి ఒప్పుకుంటే సమ్మెను విరమించడానికి కార్మికులు సిద్ధమని కార్మిక సంఘం అధ్యక్షుడు చెప్పారు.

కొల్లాపురం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

కొల్లాపురం, మార్చి 2 : మహబూబ్ నగరం జిల్లా కొల్లాపురం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సాగర కర్నూలు డెప్యూటీ కలెక్టరు అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. రామానుజాచారి వార్షిక నివేదిక చదివారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను శ్రీ రామకృష్ణరావు పంచిపెట్టారు. విద్యార్థుల నాటక ప్రదర్శన జరిగింది.

శ్రీవారి సేవలో

శనివారం, మార్చి 28

హైదరాబాద్–ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 వయోలిన్ (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 ఆంగ్ల. వా. 8-15 హిం. వా. 8-30 బాలానందం.

మ॥12-30 'వనితావాణి' (విజయవాడనుండి రిలే) 1 కార్మికుల కార్యక్రమము 1-30 లలిత సంగీత్ 1-50 తె. వా. 2 మహ్మద్ కుతుబ్ ఉద్దీన్: సితార్ 2-10 ఉ. వా. 2-20 బొమ్మరిల్లు (విజయవాడనుండి రిలే).

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 'నగరవాణి' 7 తె. వా. 7-15 స్వీయకవిత (ఉర్దూ) 7-30 ప్రాచీన అనుమతి గ్రంథ పఠనము (విజయవాడనుండి రిలే) 7-40 హాల్ ఇ హాజిరా వార్తా సమీక్ష (ఉర్దూ) అబీద్ అలీఖాన్ 7-50 కోతల ఉత్పత్తులకు జవాబులు 8 సేట్ జెవలన్ మెంట్ గురించి చర్చ 8-15 మహ్మద్ కుతుబ్ ఉద్దీన్: సితార్ 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 విరామ సంగీతము 8-45 విజ్ఞాన శాస్త్ర సమితి. 8-55 విరామ సంగీతం 9 ఆంగ్ల. వా. 9-15 ఉ. వా. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము బజే ఘులామ్ అలీఖాన్ (ఢిల్లీనుండి రిలే) 11 ప్రసార సమాప్తి.

హైదరాబాద్–బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె. 2-10 పి. కుప్పుస్వామి వయోలిన్ 2-20 హైదరాబాద్ ఎ వలె.

(60.14 మీటర్లు)

సా॥ 6 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 7-40 లలిత్ సంగీత్ 7-50 హైదరాబాద్ ఎ వలె 9-15 హోస్యబల్లరి (విజయవాడనుండి రిలే) 9-30 హైదరాబాద్ ఎ వలె. 11 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 వయోలిన్ 7-45 సంగీతశిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 వనితావాణి 1 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీత్ 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 లంత సంగీతం 2-20 బొమ్మరిల్లు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రాచీన అనుమతి గ్రంథ పరిశయము వి. సుందర శర్మ ప్రసంగం. 7-40 ఫిల్ సంగీతం 8 హైదరాబాదునుండి రిలే 8-15 పునరుజ్జీవన్ (హిందీనాటిక) రచన: ఆర్. నరసింహమూర్తి. 8-30 రెడియో యాన్యూస్ రీల్ 8-40 వయోలిన్ 9-00 ఆం. వా. 9-15 'హాస్యబల్లరి' 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11 సమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

6-35 మంగళగానం 7 తుదిప్పాడల్ గళ్ 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళము) వాతావరణ సూచన (తమిళము) 7-15 తె. వా. 7-30 కుంభకోణం వి. చక్రపాణి 8 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 1 పిల్లలకొరకు 1-30 గానమంజరి 1-40 హిందీ వా. 1-50 గీతమాలిక ఎస్. వి. పార్థసారథి శూలమంగళం సిస్టర్స్ 2 త. వా. 2-10 వీణ : నిలయ విద్వాంసుడు 2-30 సంగీతగోష్ఠి జయలక్ష్మి జగన్నాథన్ ఎమ్. గోవింద స్వామినాయుడు : వేణువు 3 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-30 కె. శంకరి అమ్మాళ్ 6-05 ప్రాంతీయ కెయిరళ్ (తమిళము) 6-15 గ్రామసిగప్పిగళ్ (తమిళము) తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 అరుణగిరినాథర్ విళా (తిరుచ్చినుండి రిలే) 8-30 రెడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే) 8-40 వాద్యసంగీతం 8-45 క్లారినెట్, వయోలా: నిలయ విద్వాంసులు సంగీతామృతం. టి. వి. రత్నం 9-15 లలిత సంగీతం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము బజే ఘులాం అలీఖాన్ (ఢిల్లీనుండి రిలే) 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 మద్రాస్ (ఎ) వలె 7-0 తెలుగులో వా. 7-15 వాద్య గోష్ఠి 7-30 మద్రాస్ (ఎ) వలె 8-0 ఆంగ్లమున వా. 8-15 ప్రసార సమాప్తి.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 1-0 కదంబం 1-30 ఆంగ్లమున వా. 1-40 గీతమంజరి 1-50 తెలుగులో వా. 2-0 లలిత సంగీతం 2-10 తిరువరినగిష్పి పిల్లలకు (తమిళము) 3-0 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీత ము 5-50 స్థానిక ప్రకటనలు 6-0 ఆంగ్లమున వా. 6-5 మద్రాస్ (ఎ) వలె 6-15 కె. సుబ్రహ్మణ్యం వీణ 7-0 తెలుగులో వా. 7-15 సంగీతమాల 7-30 మద్రాస్ (ఎ) వలె 8-30 టి. ఎ. వెంకటరామయ్య 9-0 ఆంగ్లమున వా. 9-15 ఆంగ్ల ప్రసంగం. 9-30 పాశ్చాత్య సంగీతము 10-30 ప్రసార సమాప్తి.

స్వామి తత్వానంద జయంత్యుత్సవాలు

కవి పండితగోష్ఠి సన్మాన సభలు

బందరు, మార్చి 16: శ్రీ తత్వానంద స్వామి జయంత్యుత్సవాలు ఈ నెల 13, 14, 15 తేదీలలో ఇక్కడ జరిగినవి. శాసనమండలి సభ్యుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన వహించారు. ఉత్సవాలను శ్రీ కొడాలి ఆంజనేయులు ప్రారంభించారు. జయంత్యుత్సవ సంఘం కార్యదర్శి శ్రీ బానపాముల ధర్మరాజాచార్యులు స్వాగతం చెప్పారు. మొదటిరోజు సభలలో శ్రీయుతులు గొట్టిపాటి వెంకటసుబ్బయ్య, కాశీనాథుని వూర్జా మల్లిఖార్జునుడు, కోగంటి జుర్గామల్లి కార్జునరావు, చిర్రావూరి నాగభూషణాచార్యులు, ఎమ్. దయానిధి మొదలైనవారు ప్రసంగించారు. శ్రీ తత్వానంద స్వామి రచించిన గ్రంథాల ప్రచురణకు శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, కె. వెంకటేశ్వర్లుగారలు అధ్యక్షుడు కార్యదర్శులుగా ఒక సంఘం ఏర్పాటైనది.

శ్రీ కొండిపర్తి పున్నయ్య జాతీయ పతాకోత్సవం జరిపారు.

స్త్రీల ప్రత్యేక సభకు శ్రీమతి గొట్టిపాటి మహాలక్ష్మమ్మ అధ్యక్షత వహించారు. సభను సాధ్వి గంగమాంబ ప్రారంభించారు. శ్రీమతి యలమర్తి శేషమ్మ ప్రసంగించారు.

మొదటిరోజు రాత్రి శ్రీకవులూరి వెంకటేశ్వరరావు భాగవతార్ హరికథ జరిగింది.

రెండవ రోజు కార్యక్రమంలో శ్రీ శ్రీరాం వీరబ్రహ్మకవి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కన్నెకంటి చినలింగాచార్యులు స్వరచిత రామాయణ కావ్యం గానం చేశారు.

కుటీర పరిశ్రమల గోష్ఠిని శ్రీ బానపాముల రత్నయ్య అధ్యక్షత వహించారు. సభను శ్రీ కందెపు వీరాచారి ప్రారంభించారు. శ్రీయుతులు చిర్రావూరి నాగభూషణాచార్యులు, నలి వెంకటేశ్వరరావు మొదలైనవారు ప్రసంగించారు. శ్రీ దురిసేటి వెంకటరామాచార్యులు తాము రచించిన సంస్కృత కావ్య పఠనం చేశారు. రెండవరోజు రాత్రి శ్రీ ఉమ్మడిసింగు పేరయ్యభాగవతార్ హరికథ జరిగింది.

మూడవరోజు జరిగిన వాస్తుశాస్త్ర సిద్ధాంతి గోష్ఠిని శ్రీ అరసవల్లి రామాచారి సిద్ధాంతి అధ్యక్షత వహించారు. శ్రీ దురిసేటి వెంకటరామాచార్యులు ప్రసంగించారు.

వేదాంత గోష్ఠిని శ్రీ యజ్ఞరాజు సూర్యనారాయణాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కొండూరు వీరరాఘవాచార్యులు, పూలుపూరి నాగబ్రహ్మం, చేబ్రోలు చిన్నయాచార్యులు గారలు ప్రసంగించారు. శ్రీదాలిపర్తి పిచ్చిహరి నాదస్వర కచేరీ జరిగింది. జయంత్యుత్సవాల సంఘం తరఫున శ్రీ పిచ్చిహరికి సన్మానం చేశారు. కుమారి సుశీల, కుమారి నాగసరస్వతి, కుమారి రమాదేవి, లలిత నాటకచేరీ జరిగింది.

కవిపండితగోష్ఠిని శ్రీ కొడాలి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. గోష్ఠిని శ్రీ వీరభద్రాచారి ప్రారంభించారు. శ్రీయుతులు శ్రీరాం వీరబ్రహ్మకవి, కన్నెకంటి చినలింగాచార్యులు, కోగంటి దుర్గామల్లి కార్జునరావు, వి. వి. ఎల్. నరసింహారావు, గొట్టిపాటి వెంకటసుబ్బయ్య, దురిసేటి వెంకటరామాచార్యులు, చెరుకూరి కాళహస్తీశ్వరశర్మ, చేబ్రోలు చిన్నయాచార్యులు, కోలవెన్ను లక్ష్మణాచార్యులుగారలు కావ్యగానం చేశారు. సన్మానసభకు డాక్టరు రాళ్లపల్లి అచ్చుతరామయ్య అధ్యక్షత వహించారు. చందన తాంబూలాలూ, శాలువలతో కవిపండితులను శ్రీ వల్లభాపురపు సుబ్రహ్మణ్యం సత్కరించారు.

సత్యాగ్రహ సమయంలో నిషేధాజ్ఞను ధిక్కరించి బందరు, రాబర్ట్‌సన్‌పేటలో జాతీయ పతాకను ప్రతిష్ఠించిన శ్రీ తత్వానందస్వాముల వారి పేరున, ఆచాపలోని ధ్వజానికి శ్రీ తత్వానంద విజయధ్వజం అని పేరుపెట్ట వలసినదిగా పురపాలక సంఘాన్ని కోరుతూ తీర్మానం చేశారు. స్వామి గ్రంథాలను ప్రచురించడానికీ, తత్వానంద శిలాక్షరమానికీ విరివిగా విరాళాలు ఇవ్వవలసిందిగా సభలను పూర్తిచేస్తు శ్రీ చిర్రావూరి నాగభూషణాచార్యులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలను జయప్రదం చేయుటంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞత చెప్పారు. (స్వ. వి.)

వయంసల్లి అభివృద్ధి కేంద్రం ప్రారంభోత్సవం

కడప, మార్చి 19: వయంసల్లి ప్రాంత అభివృద్ధికేంద్రానికి శాసన సభ్యుడు శ్రీ పి. బసిరెడ్డి కందటి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

సేవాదృష్టితో అభివృద్ధిపనులను జరిపించవలసినదిగా ఉద్యోగులకు జిల్లా కలెక్టరు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి విజ్ఞప్తిచేశారు. ఉద్యోగులతో సహకరించవలసినదిగా గ్రామాలలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలలో భాగాన సహకరించవలసినదిగా ప్రజలకు పార్లమెంటు సభ్యుడు శ్రీ రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీ పీతారామయ్య ప్రసంగించిన తరువాత అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ జనార్దనరెడ్డి వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

ఆహారధాన్యాల టోకువ్యాపారం

ఆంధ్ర ప్రభుత్వ కోర్కెలకు కేంద్రం నిరాకరణ

విజయవాడ, మార్చి 25: ఆహారధాన్యాల గరిష్ఠ ధరల నిర్ణయం పద్ధతి ఉద్దేశం–అంటే ఆధార ధాన్యాల ధరలు విపరీతంగా పెరగకుండాచేసే ఉద్దేశం చాలా బాగా నెరవేరిందని కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ అన్నారు.

కేంద్రప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరల విధానాన్ని అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వాలు "బాగాతేర్పాట్లు చేస్తే" ధరలు సరసమైన స్థాయిలో ప్రజల కొనుగోలు శక్తికి అందుబాటులోకి తప్పకుండా వస్తవని పత్రికల ప్రతినిధులకు శ్రీ థామస్ చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "ఆహారధాన్యాల వాణిజ్యం ప్రభుత్వమే నిర్వహించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రెండు మరతులు పెట్టింది. ఆంధ్ర ప్రదేశ్‌కు విడిగా ప్రత్యేక ఆహార మండలం ఏర్పాటు చెయ్యాలన్నారు. రకాలపై ఆదుపు వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వదలాలన్నారు. ఈ కోరికలకు కేంద్రం అంగీకరించలేదు."

నెల్లూరు బియ్యం ధరలు

కొందానికి మద్రాసు పిర్యాదు

మద్రాసు, మార్చి 25: ఆంధ్ర సర్వసభలు నెల్లూరు బియ్యానికి హెచ్చుధర అడుగుతున్న విషయం మద్రాసు ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినట్లు ఆహారమంత్రి శ్రీ యం. భక్తవత్సలం ఇవ్వాళ శాసనసభకు చెప్పారు.

శ్రీ ఎ. ఎ. రషీద్ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆహార ధాన్యాల దొంగ వ్యాపారమును అరికట్టేందుకు ప్రభుత్వం కొన్ని నిరోధక చర్యలు తీసుకొనవలచినట్లుకూడ శ్రీ యం. భక్తవత్సలం తెలియజేశారు.

నుండల విధానం సరిగా పనిచేయుటం లేదనీ, లోపాలను తొలగించి సంస్కరించవలసిన అవసరంవుందని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆహార మంత్రి చెప్పారు.

కందులవారిపాలెం చేనేత సహకారసంఘ

కత్తెనపల్లి, మార్చి 21 : కందులవారిపాలెం చేనేత సహకార సంఘం ప్రారంభోత్సవం శ్రీ మర్రి పాటి రెడ్డి అధ్యక్షతన జరిగింది. డాక్టరు వేల్పూరి సుందరరావు, శ్రీ నడింపల్లి పాండురావు ప్రసంగించారు. ఈకింద కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు–శ్రీ చప్పిడి మస్తాన్; కార్యదర్శి–శ్రీ చప్పిడి రాజయ్య; కార్యవర్గ సభ్యులు—శ్రీయుతులు బొల్లిదుల పెదలక్ష్మయ్య, చప్పిడి పెదమస్తాను, నేలటూరి సోమయ్య, జెట్టికోటయ్య, పూరా ఆదియ్యగారలు. సంఘానికి సహకార శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. శ్రీరాజయ్య వందన సమర్పణ చేశారు.

రేపల్లె తాలూకా ఎరుకల మహాసభ

రేపల్లె, మార్చి 21 : రేపల్లెతాలూకా ఎరుకలమహాసభ పొన్నూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ అధరాపురపు వేణుగిరి రావు అధ్యక్షతన చెరుకుపల్లిలో మొన్న జరిగింది. శ్రీయుతులు ఆర్. నాగయ్య, ఎమ్. సామ్యూల్, పి. వెంకటేశ్వర్లు గారలు ప్రసంగించారు. శ్రీ కట్టా వెంకయ్య వందన సమర్పణ చేశారు.

సంఘ సర్వసభ్య సమావేశం ఆంధ్రప్రదేశ్ ఎరుకల సంఘ సహాయ కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సంఘం అధ్యక్షుడు కార్యదర్శులుగా శ్రీయుతులు కట్టా వెంకయ్య, గరికపాటి సూర్యనారాయణ గారలు ఎన్నికైనారు. 19 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికైనారు.

హనుమకొండ పాఠశాల వార్షికోత్సవం

హనుమకొండ, మార్చి 20 : హనుమకొండ లష్కర్ బజార్ ఉన్నతి పాఠశాల వార్షికోత్సవం శ్రీమతి శ

పేదలకు భూములిచ్చి సహకార సేద్యం సడపాలి

డెమోక్రాటిక్ పార్టీవారి సూచన

కమ్యూనిస్టులతో సహకారం గురించి డా॥ చెన్నారెడ్డి, శ్రీ బొమ్మకంటి వివరణ

ఖమ్మంపెట్లు, మార్చి 26: జాతీయ సహకారోద్యమం రెండవసారి నిర్మాణంలో కీలకంగా నిలబడుతున్న ఖమ్మంజిల్లా ఆదివాసులకు ఆర్థికాభివృద్ధి పనిని రెండవ ప్రణాళికలోనే ప్రారంభించి పేదరైతుకు త్వరలో భూ రిజిస్టేషనులతో సహకార సేద్యం నడపాలి అని డెమోక్రాటిక్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కాగా సహకార సంఘాల ఏర్పాటు,

పంచాంగం

విశ్వావసు సం॥ ఫాల్గుణ మాసం కృష్ణపక్ష తృతీయ 1959 సం॥ మార్చి 27 శుక్రవారం సు॥ తృతీయ 15-41 స్వాతి 17-46 వర్జ్యం 22-50 ల 24-17 వ.

శ్రీ శుక్ల మార్చి 28 శనివారం శ్రీ శుక్ల 12-55 విశాఖ 15-29 వర్జ్యం 19-9 ల 20-57 వ.

ఆంధ్రపత్రిక

ఉచిత పేపరు కొనుక్కోండి
పత్రికకు చందాలు పంపుచుండగ కనిపించి పొరపాటు పడ వీలుకలదని!
పేపరాఫీసు పనివారు, పత్రికా సిబ్బంది క్షేమం కోరి!
(యాజమాన్యము)

విజయవాడ నుండి ఫాల్గుణ బహుళ తృతీయ శుక్రవారం

గ్రామీణ వ్యవస్థ

ఏది ఏమైనాసరే భూసంస్కరణల విషయమై నాగపూర్‌లో కాంగ్రెస్ మహాసభ ఆమోదించిన తీర్మానాలను అమలు జరిపి తీరవలసిందే నంటున్నారు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ. కాంగ్రెస్ భిన్నాభిప్రాయమైనా సరే సహకార సిద్ధాంతం ఆచరణలోకి రావలసిందేనని పట్టుదల చూపుతున్నారు. నాగపూర్ తీర్మానాలతో ఏకీభవించనివారు కాంగ్రెస్‌నుంచి నిష్క్రమించ వలసి వస్తుందని హెచ్చరిక చేస్తున్నారు. సరిగా ఇదే హెచ్చరిక కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ కూడా చేస్తున్నారు; పార్టీ నిర్ణయాలను, సిద్ధాంతాలను ప్రతిఘటించదలచినవారు పార్టీతో తెగతెంపులు చేసుకోవచ్చు నని నొక్కి వక్కాణించారు. పార్టీ వృక్షశాఖనీ, నిర్ణయాలనూ ఆమోదించనివారు పార్టీనుంచి తప్పుకోవడంలో ఆశ్చర్యం వుండదు. గత చరిత్రలో కాంగ్రెస్‌వాదుల మధ్య అభిప్రాయ భేదాలు, తీవ్రమైన అభిప్రాయ భేదాలే వచ్చిన సందర్భాలు అనేకం లేకపోలేదు; వారందరూ మూకుమ్మడిగా కాంగ్రెస్‌నుంచి తప్పుకోవలసినంత విషమ స్థితి ఎన్నడూ ఏర్పడలేదు; అంత పరిస్థితి చేయిదాటి పోయినదీ లేదు. ఎన్ని భేదాభిప్రాయాలు వచ్చినా వివిధ దృక్పథాలనూ సమన్వయం చేసుకుంటూనే కాంగ్రెస్ వ్యవహరించింది. ఇప్పటి ధోరణే వేరుగా వున్నట్లు కనబడుతుంది. పరిపాలనా వ్యవహారాలను దక్షతతో నిర్వహించగల మరొక పక్షంలేని ప్రస్తుత సమయంలో ఈ విషమస్థితి ఏర్పడడం విచారించవలసిన విషయమే. దీనివల్ల దేశానికి ముందు ముందు అపకారమే జరుగుతుందో, లేక, ఉపకారమే జరుగుతుందో ఇప్పుడప్పుడే చెప్పలేము.

ఏది ఏమైనప్పటికీ ఒక విషయం మాత్రం స్పష్టపడుతున్నది. భూసంస్కరణలపై కాంగ్రెస్ చేసిన తీర్మానాల అమలు విషయంలో ప్రధానినెహ్రూ చూపుతున్న పట్టుదల దేశంలో తీవ్ర అలజడి కలిగిస్తున్నదన్నదే ఈ విషయం. ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలపట్ల ప్రజలకు సంపూర్ణ విశ్వాసం లేకపోవడమే ఈ అలజడికి కారణం. పార్లమెంటరీ పార్టీ చర్చలలో అధిక ప్రాతికూల్యం ఎదుర్కోవలసి వచ్చినందువల్లనే ప్రధాని ఇంత పట్టుదలగా వున్నారేమోనని కూడా భావించవలసి వస్తున్నది. ఏ తీర్మానాలయినప్పటికీ ప్రజలు సమంతటతాముహృదయపూర్వకంగా అలవరచి అంతర్గత సౌహార్దత పెంపొందించుకుంటే; నాగపూర్ తీర్మానాలు పట్ల ప్రజలలో సుముఖభావం వున్నదని చెప్పలేము. ఇది గమనించే కాంగ్రెస్ పెద్ద ఎత్తున ప్రత్యేక సభలు సంబంధి ప్రచార కార్యక్రమం తలపెట్టింది; ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు ఆదేశాలు అందజేసింది; కొందరు పాదయాత్రల ద్వారా ప్రచారం పొగించవలసినదిగా ఆలోచిస్తున్నారు. పార్టీ చర్చలలో కంటే ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తప్పకుండా మరీ తీవ్రమైన ప్రతికూల్యం ఎదుర్కోవలసి వస్తుంది. ప్రజలకు పూర్తి సమ్మతం ఏర్పడినప్పుడే ఈ ప్రతికూల భావం పోతుంది. ఈ సంస్కరణలపట్ల పూర్తి సమ్మతం ఏర్పడడం అసంభవం. సహకార సూత్రం ఇతర ఆర్థిక రంగాల పునర్నిర్మాణానికి సహాయపడితే పడవచ్చు గాని, వ్యవసాయ వ్యవస్థను మార్చడానికి మాత్రం మనదేశంలో సహాయపడదు; సహాయపడుతుందని ఎవరు చెప్పినా తన భూపరిమితి తనదిగానే వుండాలని ఆశించే ఏ భారతీయ కర్షకుడూ దాన్ని విశ్వసించడు. ఈ సంస్కరణల ఫలితంగా తన మనుగడకే ముప్పు వస్తుందని అతడు భావించడంలో అసహజమేమీ లేదు. గ్రామీణ వ్యవస్థను మార్చివేయడంలో ప్రభుత్వం విదేశీయమైన విధానాలకు స్థానం ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

నీటిసరఫరా పారిశుద్ధ్యం

58-59 లో 481 పథకాల అమలు

న్యూఢిల్లీ, మార్చి 25: కేంద్ర ఆరోగ్యశాఖకు చెందిన జాతీయ నీటిసప్లయి, పారిశుద్ధ్య కార్యక్రమంక్రింద 275 పట్టణ పథకాలు, 206 గ్రామీణ పథకాలు నిర్మాణంలో ఉన్నాయని 1958-59 వార్షిక నివేదికలో ఆరోగ్యశాఖ వెల్లడిచేసింది.

ఈ ఆర్థిక సంవత్సరంలో పట్టణ నీటి సరఫరా పథకాలకు రు 550 లక్షలు, గ్రామీణ నీటిసప్లయికి రు 300 లక్షలు బడ్జెట్‌లో కేటాయించారు. కొండప్రణాళికలో కాస్ట్రాలకు ఋణాలు యివ్వటంకోసం, 40 కోట్ల రూపాయలను కేంద్ర ప్రణాళికలో ప్రత్యేకించారు. పట్టణ, గ్రామీణ నీటి సరఫరా పథకాలకు, రాష్ట్ర ప్రణాళికల్లో రు 28 కోట్లు, రు 28 కోట్లు కేటాయించటం జరిగింది.

1954 ఆగస్టు-సెప్టెంబర్ మాసాల్లో ఈ కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. మొదటి ప్రణాళికాకాలంలో 255 పట్టణ పథకాలను 188 గ్రామీణ పథకాలను ఆమోదించారు. భారత-అమెరికా ఒడంబడికను అనుసరించి ఈ కార్యక్రమానికి కావలసిన వస్తు సామాగ్రిని తదితర పరికరాలను కొనటానికి, అమెరికా ప్రభుత్వం 64 లక్షల 25 వేల డాలర్లు సహాయం చేసింది. కేంద్ర ప్రజారోగ్య ఇంజనీరింగ్ సంస్థ స్టోర్సుకు మరో 15 వేల డాలర్లు యివ్వటం జరిగింది.

ప్రణాళిక అమలుకు అమెరికా సహాయం

ఆగస్టువరకు ఎంత మొత్తం ఇచ్చేది చెప్పడానికి వీల్లేదట

వాషింగ్టన్, మార్చి 25: ద్వితీయ పంచవర్ష ప్రణాళికా నాలుగవ సంవత్సరం కార్యక్రమం అమలుకు సహాయంగా భారతదేశానికి మరికొంత ద్రవ్యం ఇవ్వగలిగేది లేనిది, ఇవ్వగలిగేపక్షంలో ఎంత ఇవ్వగలిగేది అమెరికా ప్రభుత్వం ఆగస్టు నెలవరకు చెప్పలేదని అధికారరీత్యా సూచించడమైనది.

కాంగ్రెసు ప్రతినిధులసభ విదేశాంగ వ్యవహారాలసంఘం సమావేశమైనప్పుడు విదేశాంగశాఖ ఆర్థిక వ్యవహారాల ఉపకార్యదర్శి శ్రీ సి. డగ్లస్ డిల్లాన్ అమెరికా ప్రభుత్వం వైఖరిని వివరిస్తూ ఇలా చెప్పారు:

"భారతదేశ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నాలుగవ సంవత్సరం కార్యక్రమం ఈ ఏప్రిల్ 1 వ తేదీని ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమం అమలుకు మొత్తం సహాయం అవసరమయ్యేది పరిశీలించే నిమిత్తం బ్రిటన్, జర్మనీ, కెనడా, జపాన్, అమెరికా, భారతదేశాల ప్రతినిధులు త్రైమాసికి వారమే ప్రపంచబాంకు అధ్యక్షుడు వాషింగ్టన్‌లో సమావేశమైనారు.

ఈ సమావేశంలో ప్రపంచబాంకు ప్రతినిధులు, ఒక్క దేశం మినహా తతిమ్మా అన్ని దేశాల ప్రతినిధులు తాము ఎంతెంత సహాయం అందజేయగలిగేది సూచించారు. సూచించలేక పోయినదేశం అమెరికా.

"మేము భారతదేశ ప్రతినిధులతో ఇలా చెప్పవలసి వచ్చినది-మీ ప్రణాళిక అమలుకు పూనుకోండి. ఆగస్టుకు మీ ఆర్థిక సంవత్సరంలో మూడువంతు గడిచివుంటుంది. అప్పుడు మేము ఏమైనా సహాయం చేయగలమో లేదో, చెయ్యగలిగితే ఎంత సహాయం అందజేయగలమో మీకు చెప్పగలము."

క్రిందటివారం జరిగిన సమావేశంలో ఏప్రిల్ 1 వ తేదీని ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి 2½ కోట్ల డాలర్లు కొత్తగా ఋణంగా ఇవ్వడానికి ప్రపంచ బాంకు, సమావేశంలో పాల్గొన్న దేశాల అంగీకరించినట్లు అభిజ్ఞ వర్గాలవారు చెబుతున్నారు. అయితే ఒక్కొక్క దేశము ఎంతెంత ఇచ్చేది తెలియదు.

అభివృద్ధి ఋణాలనిది

అమెరికా ప్రభుత్వం అభివృద్ధి ఋణాల నిధిని జనకపడిన దేశాలకు సహాయపడడానికి వినియోగిస్తున్నది. భారతదేశానికి అందేసే ఆర్థిక సహాయం కూడా అధికంగా ఈ నిధినుంచే లభ్యం అవుతుంది. ఈ నిధికి ఇప్పటికంగా ద్రవ్యం మంజూరుచేయమని కాంగ్రెసును అభ్యర్థించే నిమిత్తం శ్రీ డిల్లాన్ విదేశాంగ వ్యవహారాల సంఘం సమావేశానికి హాజరైనారు.

1957 తరువాత ఈ నిధికి మొత్తం 70 కోట్ల డాలర్లు మంజూరు చేయడం జరిగినది. ఇప్పుడు దానిలో కేవలం ఎనిమిది లక్షల డాలర్లు మాత్రమే మిగిలి ఉన్నదని శ్రీ డిల్లాన్ ఆ సంఘానికి తెలియపరిచారు.

పదికోట్లడాలర్లు మంజూరు

అతరువాత అభివృద్ధి ఋణాలనిధికి ఈ జూన్ 30 వ తేదీతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరంలో పదికోట్ల డాలర్లు మంజూరుచేసే బిల్లును ప్రతినిధుల సభ ఆమోదించినది. ఈ బిల్లును ఇంకా సెనేటు ఆమోదించవలసి ఉన్నది.

అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఈ నిధికి 22,50,00,000 డాలర్లు మంజూరు చేయమని కోరినారు. దానిని ప్రతినిధులసభ కోటాయింపుల సంఘం నిరాకరించినది. అది పాక్షికా రహితమైన చర్య అని శ్రీ ఐసెన్‌హోవర్ విమర్శించారు. ఇప్పుడు కోటాయింపుల సంఘం నిర్ణయాన్ని త్రోసిపుచ్చుతూ ప్రతినిధులసభ పదికోట్ల డాలర్లు మంజూరు చేసినది. ఇది ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యయానికి అదనంగా మంజూరు అయిన మొత్తం.

జూలై 1 వ తేదీని ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి ఋణాల నిధికి 70 కోట్ల డాలర్లు మంజూరు చేయమని శ్రీ ఐసెన్‌హోవర్ కాంగ్రెసును కోరినారు. ఇది 893 కోట్ల డాలర్ల ఖర్చుఅయ్యే విదేశసహాయ కార్యక్రమంలో భాగం. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెసు పరిశీలించడం ఆగస్టులోగా పూర్తికావడం సాధ్యం కాదు. కనుకనే శ్రీ డిల్లాన్ అవిధంగా భారతదేశానికి చెప్పి ఉండవచ్చు.

డబ్బింగ్ చిత్రాలకు ముడిఫిలిం సప్లై

ప్రాంతీయ సలహా సంఘం నిపుణులు

న్యూఢిల్లీ, మార్చి 26: ముడిఫిలింను సంబంధించిన ప్రాంతీయ సలహాసంఘం నిన్న సమావేశమై 1959 మార్చి 26 తరువాత చిత్రాలడబ్బింగ్‌కు ముడిఫిలిం కోసం దిగుమతిచేసిన పరభాషాస్తులకు కర్మిటు ఇచ్చే విషయంలో అనుసరించవలసిన విధానములను నిర్ణయించారు.

ఇందులో ముఖ్యాంశాలు: 1957 జూన్ 7 వ తేదీని అతరువాత తేదీని సెన్సారు అయిన చిత్రాలనే డబ్బింగ్ చేయడానికి అవకాశం ఉంటుంది. పిటిషన్ ముడి ఫిలిం కోటా మంజూరు చేయడం జరుగుతుంది. కాగా ఈ చిత్రాలలోకూడా డబ్ చేయడానికి యోగ్యమైనవని ముడిఫిలిం కమిటీ అంగీకరించడం దీనికి ప్రాతిపదిక కాగలదు.

తర్జుమా (డబ్బింగ్) చేసే అనుమతిని, అసలు చిత్రం తీసిన నిర్మాతకే ఇస్తారు.

ఒక తర్జుమా-చిత్రానికి పెర్మిట్ తీసుకున్న నిర్మాతకు, ఆ చిత్రం సెన్సారు అయిన తేదీనుండి మూడు నెలలలోగా మరో-చిత్రం తర్జుమా చేయడానికి అనుమతి లభించదు.

చిత్రాల విడుదల సమయంలో ప్రభుత్వం తీయించడానికి పాలిటిక్ ఫిలింకోటాలు ఇవ్వడంలో తర్జుమా-చిత్రాలకు ప్రాముఖ్యం ఉండదు.

టిబెట్ రాజధానిలో పోరాటం నిలుపుదల

దలైలామా క్షేమం తెలియక ప్రజలలో అధికమైన ఆందోళన

కాలింపాంగ్, మార్చి 25: టిబెట్ రాజధానినగరం లాసాలో పోరాటం నిలిచిపోయినదని, అయినా టిబెట్‌లో అంతటా ప్రజలు ఇంకా ఉద్రిక్తులైవున్నారని నేడు ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

లాసాలో మొదట చైనాసైన్యాలే తుపాకి కాల్పులు నిలుపు చేసినవని, టిబెట్ ప్రజలు తరువాత పోరాటం విరమించారని అవార్తలతో వున్నది.

కాలింపాంగులోను పరిసర ప్రాంతాలలోనువున్న టిబెటన్లు గతరాత్రి, నేటి ఉదయంకూడా ఇక్కడ సమావేశమై, టిబెట్‌లోని పరిస్థితి గురించి చర్చలు జరిపారు.

టిబెట్ అధికార దళాలూ ఉనికి గురించిన సమాచారమేమీ తెలియనందుకు ఈ సమావేశాల్లో పాల్గొన్నవారు విశేషమైన ఆందోళన వెలిబుచ్చారు.

దలైలామా సురక్షితంగా వుండాలని కోరుతూ తరువాత ప్రార్థనలు చేసారు.

తిరుగుబాటుదారులు ఇంకా లాసాలో ఉన్నారట

కైరో, మార్చి 25: టిబెట్ రాజధానిలో చొరబడిన తిరుగుబాటుదారుల సేనలు ఇంకా అక్కడే ఉన్నవని కొమింటాంగు గూఢచారిశాఖాధికారులకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

వివరాలు ఏమీ తెలియలేదు.

ఈవార్తలు టిబెట్‌లో ఉన్న తమ గూఢచారుల వద్దనుంచి వచ్చినవని కొమింటాంగు అధికారులు చెప్పారు.

దలైలామా ఉనికి గురించిన సమాచారమేమీ చేరలేదు.

టిబెట్‌తో వైర్‌లెస్ సంబంధాలు

న్యూఢిల్లీ, మార్చి 25: లాసాతో వైర్‌లెస్ టెలిగ్రాఫ్ సంబంధాలు తెగిపోయినవని డైరెక్టర్ జనరల్ క్రిందటి సోమవారం ప్రకటించారు.

ఐసెన్‌హోవర్ వ్యాఖ్య

వాషింగ్టన్, మార్చి 25: చైనాపాలన క్రింద ఉన్న టిబెట్‌లో అశాంతి అధికంగా ఉన్నదని ప్రజలు ఉద్రిక్తులై ఉన్నారని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడు చెప్పారు.

పత్రికా విలేఖరులతో గోష్ఠిలో శ్రీ ఐసెన్‌హోవర్ ఇలా అన్నారు అమెరికా ప్రభుత్వానికి చేరిన వార్తలవల్ల టిబెట్‌లోని పరిస్థితి గురించి స్వల్పంగా మాత్రమే తెలుస్తున్నది. అయితే చైనా ప్రభుత్వం టిబెట్‌లోని సేనలకు సహాయంగా మరికొంత సైన్యాన్ని పంపవలసి వచ్చినట్లు స్పష్టం అవుతున్నది.

టిబెట్‌లో గడిచిన పోరాటం మమ్మల్నంతగా బాధించినది. రాజధాని నగరం లాసాలో కొన్ని భవనాలు తగలబెట్టడం జరిగినది.

"అమెరికా ప్రభుత్వానికి చేరిన వార్తలబట్టి అక్కడి పరిస్థితి గురించి ఇదమిత్థంగా చెప్పడానికి వీలులేదు."

చైనా సార్వభౌమాధికారం: బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి

లండన్, మార్చి 25: స్వపరిపాలనాధికారం కలిగిన ప్రాంతంగా టిబెట్‌ను పరిగణించే మరుక్షణమే టిబెట్‌పై చైనా సార్వభౌమాధికారం గుర్తించినట్లు బ్రిటిష్ ప్రభుత్వం నేడు పునరుద్ఘాటించినది.

కామన్సు సభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ విదేశాంగ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ రాబర్ట్ అలెన్ ఈ సందర్భంలో 1950 నవంబరులో అప్పట్లో ఉపమంత్రిగా ఉన్న శ్రీ ఎర్నెస్ట్ జేవిస్ చేసిన ప్రకటన గురించి ప్రస్తావించారు.

"చాలాకాలంగానే టిబెట్‌పై చైనా సార్వభౌమాధికారాన్ని గుర్తిస్తున్నాము. అయితే టిబెట్‌కు స్వపరిపాలనాధికారం కలిగిన ప్రాంతంగా పరిగణించే మరుక్షణమే చైనా సార్వభౌమాధికారాన్ని గుర్తిస్తున్నా"మని శ్రీ జేవిస్ అప్పుడు ప్రకటించారు.

శ్రీ అలెన్ ఇలా చెప్పారు: "బ్రిటిష్ ప్రభుత్వం వైఖరి ఇప్పుడుకూడా అదే విధంగా ఉన్నది.

"టిబెట్‌లో అశాంతి మూలంగా ప్రపంచశాంతికి భంగం కలిగే ప్రమాదం ఏర్పడినట్లు మనకు చేరిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

"అయినా ఆ ప్రాంతంనుంచి వచ్చే విశ్వసనీయమైన వార్తలను ప్రభుత్వం ఇకముందుకూడా విశేషమైన శ్రద్ధతో పరిశీలించగలదు."

ఐరోపీయన్లను వెళ్లగొట్ట ప్రయత్నిస్తే...

రక్తపాతం తప్పదని బ్రిటిష్‌మంత్రి హెచ్చరిక

లండన్, మార్చి 24: యూరోపియన్లను, ఆఫ్రికాను వెళ్ళగొట్టటానికి, తమ సంఖ్యాబలాన్ని ఉపయోగించేటట్లు ఆఫ్రికన్ కాంగ్రెసును రెచ్చగొట్టే వ్యక్తి, రక్తపాతాన్నీ, యుద్ధాన్నీ ఆహ్వానిస్తున్నాడని బ్రిటిష్ కామన్వెల్తు సంబంధాల మంత్రి లార్డ్ హోమ్ నేడిక్కడ హెచ్చరించారు.

'ఆఫ్రికా ఆఫ్రికావారిది' అన్నదే కాంగ్రెస్ విధానమని, లార్డ్సు సభలో వీరు తెలిపారు.

న్యాసాలాండ్‌లో యిటీవలి అల్లరులకు దారితీసిన పరిస్థితులు ఏమిటో పరిశీలించే నిమిత్తం, ఒక న్యాయమూర్తి అధ్యక్షుడిగ సంస్థాన్ని వేసినట్లు వీరు యింతకుముందు ప్రకటించారు. న్యాసాలాండ్, దక్షిణ, ఉత్తరోడీషాలమధ్య భాగస్వామ్య పద్ధతికంటె యితర పరిష్కారమార్గం ఏదీ కనిపించటంలేదని వీరన్నారు.

సేవా సహకార సంఘాల ఏర్పాటుకు సహకార చట్టంలో లోపాల సవరణ

రాష్ట్రప్రభుత్వాలకు అధిష్ఠానవర్గం సలహా

పంటల అమ్మకం ఎరువులు విత్తనాల సప్లై ఈసంఘాలుచేస్తాయని శ్రీఅల్లూరి వివరణ

విజయవాడ, మార్చి 26: సేవా సహకార సంఘాలను త్వరగా ఏర్పాటు చెయ్యడానికి వీలుగా ఇప్పటికే అమలులో ఉన్న సహకార చట్టాలూ, నిబంధనలలోని లోపాలను సవరించవలసినదిగా, లేదా మార్చవలసినదిగా ముఖ్యమంత్రుల ద్వారా, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని శ్రీ నెహ్రూ, కాంగ్రెసు అధిష్ఠానవర్గమూ సలహా చెప్పడం జరిగిందని అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న ఇక్కడ చెప్పారు.

మూడుదశలలో దేశం అంతటా సేవాసహకార సంఘాలు ఏర్పాటు చెయ్యాలని కాంగ్రెసు ఉద్దేశిస్తున్నదని శ్రీ సత్యనారాయణరాజు వివరించారు. అఖిలభారత కాంగ్రెసులో భూమిసంస్కరణల వ్యవహారం శ్రీ సత్యనారాయణరాజు పర్యవేక్షణలో ఉన్నది. ఈ సంవత్సరాంతానికి భూమి సంస్కరణల చట్టాల ముసాయిదాలు తయారుకావడానికి వీలుగా వివిధ రాష్ట్రప్రభుత్వాలు చేసిన కృషిపట్ల అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరాజు సంతృప్తి వెల్లడించారు.

బిచ్చికంగా సేవాసహకార సంఘాలలో సభ్యులుగా చేరవచ్చునని స్పష్టం చేస్తూ, ఈ సంఘాలలోచేరి, సభ్యత్వం పలవచ్చే సౌకర్యాలన్నింటినీ పొందవలసినదిగా భూకౌలుదారులందరినీ ఆహ్వానిస్తారనీ శ్రీ సత్యనారాయణరాజు చెప్పారు.

వ్యవసాయదారులు పండించే పంటలకు అమ్మకం సౌకర్యంచూపించే వీలు సేవాసహకార సంఘాలకు ఉంటుంది. ఎరువులూ, మేలిరకం విత్తనాలూ, ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ పనిని సేవాసహకార సంఘాలకు ఒప్పచెప్తారు. వీలైనంత ఎక్కువ ప్రయోజనం కలిగేట్లు ఎరువుల చల్లడంలోనూ, చీడల నివారణలోనూ, పెంకట్ల తయారులోనూ వ్యవసాయదారులకు సేవాసహకార సంఘాలు నిపుణుల సలహాలను అందజేస్తవని శ్రీ సత్యనారాయణరాజు చెప్పారు.

పైన వివరించిన సౌకర్యాలను అందచేయడంలో అధికార అంతరాలన్నింటినీ తొలగించడమేకాక, ఒక వీలైనంత కంటే త్వరగా చవకగా వ్యవసాయదారులకు సేవాసహకార సంఘాలు అందజేస్తవని అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి చెప్పారు. ఇక మంతటా 1962 నాటికి సేవాసహకార సంఘాలను ఏర్పాటుచేస్తే ఉమ్మడి సహకార సంఘాలను గురించి కాగా పూరి కాంగ్రెసు సభలలో చేసిన తీర్మానాన్ని అమలు జరిపేందుకు సర్వమూ సిద్ధం అవుతుందన్నారు. కాంగ్రెసు సంకల్పించిన ఈ పథకం విప్లవాత్మకమైనది. మొదటి పంచవర్ష ప్రణాళికలోనే ఉమ్మడి సహకార సంఘాల ప్రస్తావనవంగతి ఉన్నదని గమనించడం అవసరమన్నారు.

దేశారక్షణలో అమలులోవున్న సమష్టిసేద్యం విధానానికి మరొక పేరు ఉమ్మడి సహకార వ్యవసాయం అనే విమర్శలు నిరాధారమైనవని శ్రీ సత్యనారాయణరాజు తోసేశారు. రష్యా దేశాలలో ఉమ్మడి సహకార వ్యవసాయం అనే విమర్శలు నిరాధారమైనవని శ్రీ సత్యనారాయణరాజు తోసేశారు. రష్యా దేశాలలో బలవంతంగా ఈ సంస్కరణను అమలు జరుపుతున్నారు. ప్రజల బిచ్చిక సహకారంతో భారతదేశంలో యీ సంస్కరణను అమలులోకి తీసుకువస్తామని యత్నిస్తున్నామని వివరించారు. జపాన్, ఇజ్రాయిల్ వంటి పెట్టుబడిదారీదేశాలంగూడా ఉమ్మడి సహకార వ్యవసాయ విధానాన్ని జయప్రదంగా అమలు జరిపినదన్నారు.

సహకార వ్యవసాయ విధానం గురించి నాగపూర్ కాంగ్రెసు సభలలో చేసిన తీర్మానాలను ప్రజలకు కాంగ్రెసువాదులు వివరించి చెయ్యడానికి వీలుగా కాంగ్రెసుసంస్థల ఎన్నికలన్నింటినీ వాయిదా వేయడం జరిగిందని సూచించారు.

మూడవ టెస్ట్

వెస్ట్ ఇండీస్ 2 వికెట్లకు 116

లాహోర్, మార్చి 26: పాకిస్తాన్‌తో రెండు ఇక్కడ ప్రారంభమైన మూడవ క్రికెట్ టెస్ట్‌లో వెస్ట్ ఇండీస్ జట్టు లంచ్ విరామ సమయానికి 116 పరుగులు చేశారు. రోహన్ కన్హాయ్ 62 పరుగులతోను, గారీ సోబర్స్ 26 పరుగులతోను క్రీజ్ చేస్తున్నారు.

వాతావరణం

మద్రాసు, మార్చి 26: కోస్తా ఆంధ్ర, రాయలసీమలలో 41 డిగ్రీల ఉష్ణం నమోదు అయింది. తెలంగాణాలో పగటి వేడి ఎక్కువగా వుంటోంది. త్రివేండ్రంలో కొద్ది జల్లులతప్ప ప్రాంతం అంతా పొడిగా వుంది.

హైదరాబాదు, మార్చి 26: ఆంధ్రప్రదేశ్ అల్పసంఖ్యాకుల సమాఖ్య కార్యవర్గం మార్చి 21 వ తేదీన విజయవాడలో సమావేశమై సమాఖ్య ముఖ్యోద్దేశాలు నెరవేరడానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీమతి ఇందిరాగాంధీని ప్రధాన కార్యదర్శులుగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని అధ్యక్షులుగా ఆహ్వానించాలని నిశ్చయించారు.

లేఖలు

స్కూల్ ఫైనల్ సాంఘిక శాస్త్రప్రశ్నల పత్రం

అయ్యా, ఈ సంవత్సరం స్కూల్ ఫైనల్ సాంఘికశాస్త్ర ప్రశ్నలపత్రం నిరాశాజనకంగానూ, నిరుత్సాహకరంగానూ ఉన్నది. అందులో కొన్ని ప్రశ్నలు విద్యార్థుల లోకజ్ఞానమును పరీక్షించునవిగానూ, పాఠ్యప్రణాళిక కందుబాటులో లేనివిగానూ ఉన్నవి. మొదటి భాగంలో 5-6 ప్రశ్నలు (6, 7, 9, 12, & 18 ప్రశ్నలు) విద్యార్థులకి కష్టం కలిగించినవి; కళాశాలవిద్యార్థుల నడుగదగినవి. వీటికి ప్రత్యుత్తరాలను ఇవ్వాలంటే వారు భారత రాజ్యాంగచట్టం, రాజకీయ శాస్త్రం, ఆర్థికశాస్త్రము—వీనియందలి విషయములను క్షుణ్ణముగా దలిసికొని ఉండవలెను. పై విషయాలలో స్కూల్ ఫైనల్ విద్యార్థులకు పాఠ్యప్రణాళిక ప్రకారం ప్రాథమికజ్ఞానం మాత్రమే కలుగగలదు.

8 వ ప్రశ్న: 1857 సం. విప్లవమును 'సిపాయిల కలహము' అని పిలుచుట ఎంతవరకు తగియున్నది? విమర్శనాత్మకమైన యిట్టిప్రశ్నకు ఇప్పటి స్కూల్ ఫైనల్ విద్యార్థి యెంత మాత్రం జవాబు వ్రాయగలడూ?

7 వ ప్రశ్న: భారత ప్రభుత్వపు 1919 చట్టమునందలి లోపములేవి?

చట్టమునందలి ముఖ్య విషయాలు వారికి బోధిస్తారాగానీ లోపములూ వగైరాలూ విశదములక్రింద వచ్చును. అవి ప్రాథమికజ్ఞానములో చేరవు.

14 వ ప్రశ్న: ఆంధ్రప్రదేశ్ భౌగోళికపు టాకారమును (Physical Configaration) వివరించి, రాష్ట్రాభివృద్ధికై దాని ప్రభావమును పేర్కొనుము.

ఈ ప్రశ్న స్పష్టముగాలేదు. ఆంగ్ల భాషలోని పదమును నందున్నదనా గాని పాఠ్యవిద్యార్థి అభిప్రాయంలో దానిని గ్రహించలేదు.

రెండవభాగంలో విషయాలకు జవాబరతు ప్రశ్నల విద్యార్థుల అంతరమునకు చాలా అతీతమైనవి. దానికి క్రమంగా జవాబిచ్చుటకు పార్లమెంటరీ విధానమందలి సాంకేతిక పదజాలం సంపూర్ణ జ్ఞానము కలగవలెను. ఇంటర్మీడియట్ విద్యార్థులైనా దీనికి పరిచయ జవాబులివ్వగలరా? అని సందేహింపవలసియున్నది. ఇది సర్వసాధారణముగా పరీక్షలు కిష్టమగునవి.

ఇవన్నీ చూడగా, ప్రశ్నపత్రం స్కూల్ ఫైనల్ విద్యార్థులలో సంతోషములేని వారెకరో యిచ్చిన ట్లూహించుతున్నది. ప్రశ్న లందలి పైజజక తేడాలు, కఠినత్వమును దృష్టిలో నుంచుకొని సాంఘికశాస్త్ర పరీక్షకు అలా మార్కులు నిచ్చుటయందు మామూలు కంటె ధారాళమైన పద్ధతులు అవలంబించి విద్యార్థులకు న్యాయమును కలిగించరని ఆశించుచున్నాను.

అనురవాది సుబ్రహ్మణ్యం,
ప్రొద్దుటూరు.

* * *

చెరకుతోటలకు నీళ్లసప్లయి

అయ్యా, ఉయ్యూరు పంచదారమిల్లు యేరియా అయిన కంకిపాడు ప్రాంతంలో చెరకు తోటలు నీళ్లులేక మాడిపోతున్నవి. ఈ భూములకు బందరు కాలువలో నుండి కంకిపాడువద్ద చీలిన కాలువవల్ల ప్రొద్దుటూరు, దావులూరు, పలిపేంద్రపాలెం, పెప్పల్లి, కుంచేరు, ఆకునూరు గ్రామాలకువెళ్ళే కాలువవల్ల నీళ్ళు రావాలి. నీళ్ళు వదలమని అధికారులకు రైతులు చెప్పకున్నా ప్రయోజనం కనిపించదు.

పండలాడి ఎకరాలు ఈ విధంగా ఎండిపోతుంటే నీళ్ళు ఇవ్వకపోవడంవల్ల రైతులు విపరీతమైన నష్టమునకు గురికావలసి వస్తున్నది.

అధికారులు కంటానే తగుచర్య తీసుకొని కంకిపాడు ప్రాంతానికి నీరు వదలి పెట్టించడం అవసరం అని కోరుచున్నాను.

గుంటక అయోధ్యరామిరెడ్డి,
విజయవాడ.

* * *

గ్రంథాలయాధికారుల దుస్థితి

అయ్యా, మద్రాసు 1948 గ్రంథాలయాలచట్టం ప్రకారం పెద్దజిల్లాలలో లోకల్ లైబ్రరీ అథారిటీలు ఏర్పాటైనవి. ఇవి ఏర్పడి ఆరు సంవత్సరాలకుపైగా అయినా వీటికి పేరుకు ఒక శాఖను శాశ్వతముగా ఏర్పాటు చేయలేదు. వీటిలో పనిచేస్తున్న గ్రంథాలయాధికారుల ఉద్యోగ నిబంధనలను రూపొందించినప్పటికీ రూపొందించలేదు. వీరి జీతాలు "ఎస్. జి. ఎ" జీతములవలె హెచ్చించుట మాట అటుంచి, చివరకు విడు సంవత్సరాల నుండీ పనిచేస్తున్న సిబ్బందికి ఇంక్రిమెంట్లు మంజూరు చెయ్యడంగానీ, ఖాయం చేయడంగానీ జరుగలేదు. ఇట్టి పరిస్థితిలో గ్రంథాలయాల సిబ్బంది తమ భవిష్యత్తుకు ఒక ఖచ్చితమైన సర్వీసు రక్షణయేమను లేక మిక్కిలి అందోళన కర పరిస్థితిలో నున్నారు. గ్రంథాలయములను అభివృద్ధి పరుచవలసియున్నదనీ, ప్రజాస్వామ్య వ్యవస్థలో అవి చాలా అవసరమనీ గ్రంథాలయాధికారుల పరిస్థితి చక్కబరుచవలెననీ, ఇటీవల కొన్ని పత్రికలు వ్రాసినవి. ఇట్టి దుస్థితినుంచి గ్రంథాలయాధికార

నిరుడు 961 కొత్త కంపెనీల స్థాపన

కంపెనీలచట్టం ఏమాత్రం అవరోధంగా లేదని స్పష్టీకరణ

57-58 సంవత్సరపు నివేదిక వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 25: కంపెనీలచట్టం అమలు జరిగిన తొలి సంవత్సరంలో, అనగా 1956-57 లో, జాయింటుస్టాకు కంపెనీలు, నిర్వహణ వ్యవస్థగూడ పాత పద్ధతులను వదిలి పెట్టి క్రమంగా కొత్తపద్ధతులకు అలవాటు పడ్డాయనీ, ద్వితీయ సంవత్సరంలో చట్ట నిర్వహణ, కంపెనీలూ ఒక గాడిలో పడి బాగా సువ్యవస్థితమైనాయనీ 1957-58 సం॥రపు నివేదికలో పేర్కొనబడింది. ఈ నివేదికను మొన్న 19 న వాణిజ్యశాఖ ఉప మంత్రి లోక్‌సభకు అందజేశారు.

మొదటిసంవత్సరంలో కొత్తగా రిజిస్టరు అయిన కంపెనీల సంఖ్య తగ్గింది, కాని రెండవసంవత్సరంలో అనగా 1957-58 లో కొత్త రిజిస్ట్రేషన్ల సంఖ్య బాగా పెరిగింది.

మొదటిసంవత్సరంలో రిజిస్ట్రేషన్లు తగ్గాయంటే, అది కేవలం కాకతాళీయమైన శాస్త్రీయ సంఘటనే అనీ, కొత్తకంపెనీల చట్టమే ఈ తగ్గుదలకు కారణం అనుకోవడం పొరపాటనీ, మొదటి నివేదికలో పల్లవించిన అభిప్రాయం దీనివల్ల రుజువైంది.

బాగా మూలధనంలో 1956-57 లో 848 కొత్త కంపెనీల పనోదుకాగా, సమీక్షాకాలంలో 961 కొత్తకంపెనీలు నమోదుఅయాయి. కంపెనీల చట్టంలోని నిబంధనలను సంపూర్ణంగా అవగాహన చేసుకోవడం వల్ల, నిర్వహణాధికారుల నిర్మాణాత్మక వైఖరిని సరిగా అర్థం చేసుకున్నందువల ఈ పెరుగుదల సంభవించినదని నివేదికలో పేర్కొనబడింది.

కొత్తకంపెనీల స్థాపనకు కొత్త చట్టం ఏవిధంగానూ ప్రతిబంధకంగానదని నిపుణులు నిష్పక్షపాతులు అయిన పరిశీలకుల అభిప్రాయం పడుతున్నట్లు ఈ అంశాలవల్ల తేలుతోంది.

1957-58 లో నెట్టిన 961 కంపెనీలలోను, 65 పబ్లిక్ కంపెనీలు, 896 ప్రైవేటు కంపెనీలు. ఈ ప్రైవేటు కంపెనీలలో 608 కంపెనీలు యా. 5 లక్షలకు లోపు అనుమతింపబడిన మూలధనం గల చిన్నతరహా కంపెనీలు, 28 కంపెనీలు 1 కోటి రూ. లు అంతకు పైచిల్కు అనుమతింపబడిన మూలధనం గల పెద్ద కంపెనీలు. అంతర్రాష్ట్ర సంవత్సరంతో పోలిస్తే, 1957-58 లో కొత్తగా నమోదుఅయిన చిన్న కంపెనీల సంఖ్య పెరిగింది, కాని కొత్తగా నమోదుఅయిన పెద్ద కంపెనీలసంఖ్య అంతే ఉంది.

సమీక్షాకాలంలో పెట్టిన 28 పెద్ద కంపెనీలలో రెండుమాత్రమే ప్రభుత్వ కంపెనీలు.

మార్పిళ్లు తక్కువ

1956-57 లో పోలిస్తే, 1957-58 లో ప్రైవేటు కంపెనీలుగా మారిన పబ్లిక్ కంపెనీలసంఖ్య స్వల్పం. 1956-57 లో 227 కంపెనీలు ఇలా మారగా సమీక్షాకాలంలో 54 పబ్లిక్ కంపెనీలు మాత్రమే ప్రైవేటు కంపెనీలుగా మారాయి. అయితే ఈ పబ్లిక్ కంపెనీలలో అనేకం అంతకుముందు ప్రైవేటు కంపెనీలుగానే ఉండేవి. వాటిలో 50 లోపు సభ్యులు ఉండేవారు. మరికొన్ని సందర్భాలలో ఇవి కామకుమాత్రమే పబ్లిక్ కంపెనీలుగా ఉండేవి. అవి ప్రైవేటు కంపెనీలుగా మారడంవల్ల వాటినిజస్థాయిని లాంఛనంగా గుర్తించినట్లు మాత్రమే అయిందిగానీ వాటిలో వస్తుతః వచ్చిన మార్పేమీ లేదు.

పబ్లిక్ కంపెనీలు ప్రైవేటు కంపెనీలుగా మారడంలో విచారించవలసిందేమీ లేదనీ, కాని బాటాదార్లయొక్క శ్రేయస్సుకు భంగకరంగా, చట్టంయొక్క నిబంధనలను తప్పించుకోడం కోసం అలాచేస్తేమాత్రం ప్రభుత్వం కలుగజేసుకోవలసి వస్తుందనీ, నివేదిక హెచ్చరించింది.

ఇదివరకు డిపార్టుమెంటే నిర్వహిస్తూ వచ్చిన కొన్ని అధికారాలనూ విధులను సమీక్షాకాలంలో ప్రాంతీయ కార్యాలయాలకు అప్పగించడం జరిగింది.

ఏమైనా డిపార్టుమెంటు క్రింద, ప్రాంతీయ రాష్ట్ర వ్యవస్థల క్రింద పెట్టించిన మొత్తం చాలా స్వల్పం. త్వరలోనే ఇది చాలవరకు స్వయంపోషకం అవుతుంది.

చట్టవిరుద్ధం కాకపోయినా, కొన్ని రకాల కంపెనీ నిర్వహణ విధానాలు అవాంఛనీయమైనవనీ, ఇటువంటి అక్రమాచారాలను అరికట్టడానికి డిపార్టుమెంటు చాలా కృషి చేసిందనీ, నివేదికలో పేర్కొనబడింది.

కంపెనీ చట్ట నిర్వహణ వ్యవస్థ

కంపెనీ మానేజ్‌మెంటు, పెట్టుబడి, మొదలైన విషయాలకు సంబంధించిన జటిలమైన సమస్యలను సమర్థంగా పరిష్కరించడానికి వీలుగా, డిపార్టుమెంటుకు తగినంతమంది సిబ్బందిని సమకూర్చడానికి వేతన పథకాలను నివేదిక వివరించింది.

నిర్వహణ వ్యవస్థ కర్రుగా చురుగ్గా పనిచేస్తోందనడానికి తార్కాణం ఏమిటంటే, కంపెనీ ప్రాసిక్యూషన్ల సంఖ్య పెరుగుతోంది.

కంపెనీల శాఖలనుగురించి దర్యాప్తులు చేసి, ప్రాసిక్యూషన్లు సాగించడానికి ప్రస్తుతం అనువైన ఏర్పాట్లు లేవనీ, ఇందునిమిత్తం వెంటనే ఒక ఏజెన్సీని ఏర్పాటుచేయాలనీ నివేదికలో పేర్కొనబడింది.

వ్యవస్థలో వచ్చిన పరిణామం

సమీక్షాకాలంలో నిర్వహణ వ్యవస్థలో వచ్చిన మార్పులకు చాలా ప్రాముఖ్యం ఉంది. కొత్త చట్టాన్ని నిర్వహించడానికి శాఖ, కంపెనీలకు సంబంధించిన వివిధ వ్యవహారాలను చూడడానికి ఒక సమర్థమూ పటిష్ఠమూ అయిన నిర్వహణ వ్యవస్థ ఉండడం అవసరమనే ఉద్దేశ్యంతో కంపెనీ చట్ట నిర్వహణశాఖ కేలకొల్పబడినట్లు మొదటి నివేదికలో వివరించబడింది. కాని దరిమిలాను ఈ అనుబంధ విధులలో కొన్ని డిపార్టుమెంటునుండి తొలగించబడ్డాయి.

దరిమిలాను జరిగిన ఈ నిర్ణయానికి హేతువేదైనా, దేశం అవలంబించిన ప్రస్తుత ఆర్థిక పాంశిక విధానాల దృష్ట్యా ప్రైవేటు రంగంలోని కార్యకలాపాలన్నిటిని సమీకరించడం అవసరం అనేది స్పష్టం. అయినప్పటికీ కంపెనీల నిర్వహణను సంబంధించిన వ్యవహారాలన్నిటిని ఒకే ఒక కేంద్ర ప్రభుత్వపు డిపార్టుమెంటు పర్యవేక్షణకు అప్పగించడం అవసరమా కాదా అన్నది జరూరుగా ఆలోచించవలసి ఉంటుంది అని నివేదిక హెచ్చరించింది.

నివేదికలో ఉటంకించబడిన మరికొన్ని అంశాలు ఇవి:

సమీక్షాకాలంలో కంపెనీల రిజిస్ట్రార్లకు 18,500 కొత్త దరఖాస్తులు వచ్చాయి. కంపెనీల వార్షిక సమావేశాలను జరపడానికి మరికొంత గడువు యివ్వవలసిందని కోరుతూ పంపిన దరఖాస్తులే వీటిలో ఎక్కువ భాగం.

పబ్లిక్ కంపెనీలకుగాని ఋణాలు యివ్వాలంటే కంపెనీల చట్టంలోని 295 వ సెక్షను మేరకు కేంద్రప్రభుత్వ ఆమోదం కావాలి.

1957-58 వ సంవత్సరంలో డైరెక్టర్లకు తదితరులకు అప్పులమంజూరుకు ఆమోదం నిమిత్తం ప్రభుత్వానికి 45 దరఖాస్తులు వచ్చాయి. గత సంవత్సరం అపరిష్కృతంగావున్న మూడు దరఖాస్తులతోసహా ప్రభుత్వం ఈ సంవత్సరం 48 దరఖాస్తులను పరిశీలించింది. మొత్తం రు 8.007 కోట్లు అప్పుకోరబడింది. వీటిలో రు. 1.81 కోట్లతో కూడిన 15 అప్పుల దరఖాస్తులు ఆమోదించబడ్డాయి. 30 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి.

వాటాదార్లకు రక్షణ

కంపెనీ మేనేజ్‌మెంట్ల దుర్నడతను అరికట్టి వాటాదార్లకు రక్షణ కల్పించడానికి కంపెనీల చట్టంలోని 111, 398, 399, 400, 408 వ సెక్షన్ల అమలు విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించబడింది.

చట్టంలోని 111-వ సెక్షను, 155-వ సెక్షనులోని రక్షణలకు అడనంగా నష్టపడ్డ వాటాదార్లకు రక్షణ ఇస్తున్నది. ఈ సెక్షను మేరకు కేంద్ర ప్రభుత్వం 95 దరఖాస్తులపై చర్య తీసుకున్నది. అందులో 51 దరఖాస్తులు ఈ సంవత్సరము వచ్చినట్టివి. వీటన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించింది. 14 కేసుల సందర్భంలో వాటాలను అప్పులదార్ల పేర్లమీద రిజిస్టరు చేయాలని కంపెనీలను కోరింది. మొత్తం 46 అప్పుళ్లను కొట్టివేసింది. మిగిలిన 85 కేసులలో 10 కేసులు ఇంకా విచారణలో వున్నాయి. మిగిలినవి వుపసంహరించుకోబడ్డాయి.

ఈ సెక్షను క్రింద వచ్చినటువంటి అప్పీళ్లు లోగడ రూపొందించబడిన బహుళ ప్రచారంలోకి వచ్చిన నిబంధనలు, విధానాల ప్రకారం సమస్త్వం, న్యాయ సిద్ధాంతాల ప్రకారం అందుకు సంబంధించినవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకంగా తెలుపుకోడానికి అవకాశం ఇచ్చినమీదట పరిష్కరించబడ్డాయి. కొన్ని సందర్భాలలో ప్రభుత్వము జారీ చేసిన ఉత్తర్వులను ఖాతరు చేయకపోవడం జరిగింది. చట్ట నిబంధనలలో ఉత్తరువులను అమలుపరిచే అధికారం ప్రభుత్వానికి లేనందువల్ల ఆ విధంగా జరిగింది. ఈ లోటు కంపెనీల చట్టానికి తలపెట్టబడిన సవరణవల్ల తీరగలదు.

కంపెనీ మేనేజ్‌మెంట్లు చేసిన చర్యలపై రక్షణ కోరుతూ 397,398 సెక్షన్ల మేరకు న్యాయస్థానాలకు పంపబడిన కేసుల విషయంలో 400వ సెక్షను క్రింద విజ్ఞప్తులు దాఖలు చేసే నిమిత్త కేంద్ర ప్రభుత్వానికి 20 నోటీసులు వచ్చాయి. కేంద్రప్రభుత్వం ఆరు కేసుల విషయంలో విజ్ఞప్తులను దాఖలుచేసింది. మరొక 14 కేసులలో అట్టివి దాఖలు చేయలేదు. దానికి కారణం ఆ పిర్యాదులు కంపెనీ మేనేజ్‌మెంటులోని పాక్షిక తగాదాలకు లేక కంపెనీ అంతరంగిక వ్యవహారాలకు చెందివున్నవని ప్రభుత్వం అభిప్రాయపడడం.

మైనారిటీ వాటాదార్ల ప్రయోజనాలకు భంగకరంగా మేనేజ్‌మెంటు వ్యవహరించకుండా, దమననీతిని ప్రదర్శించకుండానూ చేయడానికి డైరెక్టర్ల బోర్డుకు డైరెక్టర్లను నియమించాలనికోరుతూ 408 వ సెక్షను క్రింద 12 దరఖాస్తులువచ్చాయి. మూడుకేసుల విషయంలో మాత్రం సలహా సంఘాన్ని సంప్రతించి డైరెక్టర్లను నియమించవలసిన అవసరముందని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండుకేసుల విషయంలో మాత్రం 408 వ సెక్షను క్రింద ప్రభుత్వం తన అధికారాలను వినియోగించింది.

కంపెనీల చట్టంలోని 397 నుంచి 408 సెక్షన్లవరకూ సంబంధించిన కేసులేగాక న్యాయస్థానాల కొలది కేసులను మాత్రమే పరిష్కరించినందువల్ల, ప్రభుత్వం 409 వ సెక్షను క్రింద కూడ కొలది కేసుల విషయంలోనే చర్య తీసుకున్నందువల్ల, ఈ నిబంధనలవల్ల కలిగే ప్రయోజనాలను యిప్పుడు నిదింపు చేయడం సాధ్యంకాదు.

కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. బి. ముఖర్జీ రిధర్డ్సన్ కృష్ణదాస్ లిమిటెడు కంపెనీ కేసు విషయంలో యిచ్చిన తీర్పులో యింటు ప్రస్తావించినట్లు కంపెనీల చట్టం ప్రకారం కంపెనీల మేనేజ్‌మెంటు వ్యవహారాలలో జోక్యం కల్పించుకోడానికి న్యాయస్థానాలకు తొలిసారిగా సంక్రమించిన అధికారాలకు నిదర్శనం.

విచారణలు, ప్రాసిక్యూషన్లు

కంపెనీలచట్టం కాలూకు 235 (ఎ), 235 (బి), 237 (ఎ), 237 (బి) సెక్షన్లక్రింద కంపెనీల వ్యవహారాలను గురించి విచారణ జరపడానికి ఇన్‌స్పెక్టర్లను నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 86 కేసులను పరిశీలించింది. ఇందులో 20 కొత్తవి. పదమూడు కేసులలో ఇన్‌స్పెక్టర్లు విచారణజరిపి నివేదికలు పంపారు. ఇందులో 8 కేసుల విచారణ 1956 వ సంవత్సరపు కంపెనీల చట్టంమేరకు కొనసాగింది.

235 వ సెక్షను లేక 237 వ సెక్షనుక్రింద విచారణలు జరపడానికి ఉత్తర్వులు చేయడానికి తోడు ఒక పబ్లిక్ కంపెనీ వాటాల ఆర్థిక యాజమాన్యాన్ని నిర్ధారణచేయడానికి 247 వ సెక్షనుక్రింద ప్రభుత్వం ఒక విచారణకు ఉత్తర్వుచేసింది.

సమీక్షా సంవత్సరంలో కంపెనీలకంపెనీ లడైరెక్టర్లపై సా1905 ప్రాసిక్యూషన్లు దాఖలుచేయబడ్డాయి. 1956-57 లో672 ప్రాసిక్యూషన్లుదాఖలుచేశారు. 1957-58 లో కంపెనీల 1912 ప్రాసిక్యూషన్లనుదాఖలుచేసింది. అందులో 607 గత సంవత్సరం మిగిలిపోయినవి. ఈ సంవత్సరం తీర్పు చెప్పబడిన 1078 ప్రాసిక్యూషన్లలోనూ, 404 కేసులలో శిక్షవిధించబడింది. 156 కేసులలో ముద్దాయిలను పదిలేశారు. మిగిలినవి ఉపసంహరించుకోడం లేక న్యాయస్థానాలు తుడిచివేయడం జరిగింది. ఈ సంవత్సరం పెట్టిన కేసులలో హెచ్చుభాగం కంపెనీల వార్షిక సర్వసభ్య సమావేశాలను ఏర్పాటు చేయకపోవడం, వార్షిక జాబితాలను, లెక్కలను పంపకపోవడానికి సంబంధించినవే.

తెలిక్కిలు

ఈ సంవత్సరం న్యాయస్థానాలు పరారులకు ఒక రూపాయి నుంచి 500 రూపాయల వరకు జరిమానాలు విధించాయి. బహుళ ప్రాధాన్యకేసులలోనే చట్టంలో పేర్కొన్న గరిష్ట మొత్తం జరిమానా విధించడం జరిగింది. కైలు శిక్షవిధించబడిన సందర్భాలు అరుదు. వార్షిక లెక్కల జాబితాలను పంపనందువల్ల డైరెక్టర్లకు విధించబడిన స్వల్ప జరిమానాలవల్ల వారిలో అనేకమంది ఆ తప్పులు తిరిగి చేస్తూనే వున్నారు. ఈ పరిస్థితిని తొలగించడానికి చట్టంలోని 614 వ సెక్షను సవరించడానికి తలపెట్టబడింది.

చిన్న మొత్తాల జరిమానా విధింపు విషయంలో పై ఉల్లంఘనలు కంపెనీ వ్యవహారాలకు సంబంధించినంతవరకూ అతి తీవ్రమైనవనీ, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ కంపెనీల రిజిస్ట్రార్లు న్యాయస్థానాలలో గట్టిగా వాదించాలని సలహా యివ్వబడింది. ఈ నిబంధనల అమలు విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించకపోతే, బాటాదార్ల భాగ్యతలను విస్మరించడమేగాక కంపెనీ లెక్కల మూల సిద్ధాంతాలకే నష్టం లుగగలదు.

కంపెనీల చట్టం నిర్వహణ శాఖలోనే ఒక సముచితమైన ఏజెన్సీని నెలకొల్పి, విచారణలను, ప్రాసిక్యూషన్లను కొనసాగించడమేగాక శాస్త్రీ కమిటీ సిఫార్సులమేరకు కంపెనీల చట్టాన్ని సవరించడానికి కూడ ప్రభుత్వము తలపెట్టింది.

కంపెనీ లిక్విడేషను

సక్రమంగా పనిచేయని కంపెనీలను కంపెనీల రిజిస్టరునుంచి తొలగించడానికి ప్రభుత్వం చర్యలుతీసుకొన్నది. 1957-58 లో 15-14 కంపెనీలు రిజిస్టరునుంచి తొలగించబడ్డాయి. 469 కంపెనీలు లిక్విడేషనులోకి వెళ్లాయి. అంతకుముందు లిక్విడేషనులోకి వెళ్లిన కంపెనీలతో 259 కంపెనీలు ఈ సంవత్సరం పూర్తిగా రద్దయినాయి. పని చేయని కంపెనీలను రిజిస్టరునుంచి తొలగించడానికి ప్రభుత్వం తీవ్ర విధానాన్ని అమలు పరుస్తున్నందున వచ్చే కొంది సంవత్సరాలలో యిట్టి కంపెనీలు తొలగిపోయి, మొత్తం కంపెనీల సంఖ్య తగ్గగలదు. 1957-58 లో కంపెనీల సంఖ్య తగ్గకుండు అంతకుముందు సంవత్సరం కంటె తగ్గిపోవడానికి కూడ యిదే కారణం. లిక్విడేషను కార్యకలాపాలను కూడ త్వరగా ముగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోగలదు.

లహా సంఘం

1957-58 లో చట్టంలోని వివిధ సెక్షన్ల మేరకు 1543 దరఖాస్తులు రాగా వాటిని సలహా సంఘానికి పంపారు. గతసంవత్సరపు వాటితో సహా సలహా సంఘం 1899 దరఖాస్తులను పరిశీలించింది. కాని 229 దరఖాస్తులను మాత్రం పరిష్కరించింది.

ఈ దరఖాస్తులలో హెచ్చు సంఖ్య సెక్షను 810 క్రింద వచ్చినవే. డైరెక్టర్లు, మేనేజింగు డైరెక్టర్లు, పూర్తికాలపు డైరెక్టర్ల ప్రతిఫలాల పెంపుదలకు సంబంధించిన ఈ దరఖాస్తుల విషయంలో ప్రభుత్వ ఆమోదం పొందవలసి వున్నది.

1957-57, 1957-58 సంవత్సరాలలో కొత్తగా రిజిస్టరయిన 189 కంపెనీలలోనూ 181 కంపెనీలు డైరెక్టర్ బోర్డులచేత, 421 కంపెనీలు మేనేజింగు డైరెక్టర్లచేత 81 కంపెనీలు మేనేజింగు ఏజెంట్లు, లేక సెక్రటరీలు లేక మేనేజరు చేత నిర్వహించబడుతున్నాయి.

పై 81 కంపెనీలలోనూ 21 కంపెనీల విషయంలో మాత్రం చట్టంలోని నిబంధనల కనుగుణంగా నియామకాలు జరిగాయి. ఈసంవత్సరంలో 14 మేనేజింగు ఏజెన్సీలు రద్దయినాయి. 1956-57 లో రద్దయిన వాటిసంఖ్య 15.

విదేశ కంపెనీలు

భారతదేశం వెలుపల నెలకొల్పబడ్డ కంపెనీలలో 28 కంపెనీలు ఈ సంవత్సరం భారతదేశంలో వ్యాపార కేంద్రాలను నెలకొల్పుకున్నాయి. వీటిలో 12 బ్రిటిష్ కంపెనీలు; మూడు జపాన్ దేశానివి. రెండు అమెరికావి. రెండు స్వీడెన్‌వి. పశ్చిమ జర్మనీ, సిలోన్, థాయ్‌లాండ్, పెనామా రిపబ్లిక్‌లకు చెందినవి ఒక్కొక్కటి.

వేముల వాడలో శివకల్యాణ మహోత్సవం

హైదరాబాదు, మార్చి 25: కరీంనగరం జిల్లా, సిరిపల్లి తాలూకా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవాలయంలో మార్చి 26 తేదీ నుంచి 30 తేదీవరకు శివకల్యాణ మహోత్సవములు జరుపబడుతున్నవి. 27 వ తేదీ స్వామికి కల్యాణోత్సవం జరుగుతుంది. 28 బలిహరణం. 29 సదస్యం, శేష హోమం 30 తేదీన పూర్ణాహుతి మున్నగు వుత్సవాలు జరుగుతాయి. ప్రతిరోజు హరికథలు, పురాణపఠనము, ఊరేగింపులు జరుగగలవు అని వేములవాడ దేవస్థానము సంఘంవారు వ్రాస్తున్నారు.

సింధునదీజలాల పంపిణీపై తాత్కాలిక ఒప్పందం?

కరాచీలో వదంతులు: ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ఖండన

కరాచి, మార్చి 25: సింధునదీజలాల పంపిణీవిషయంలో భారత పాకిస్తాన్‌లు తాత్కాలికంగా ఒక ఒప్పందానికి వచ్చాయనీ, ఈ సంగతి పాకిస్తాన్ ఆర్థిక మంత్రి బోబిన్ ద్వారా తెలిసిందనీ, స్థానిక వార్తాసంస్థ వెల్లడించింది.

ఒప్పందంమీద సంతకం పెట్టినట్లు పాక్ ఆర్థికమంత్రికి వార్త అందలేదట. కానీ, ఈపాటికి వాషింగ్టన్‌లో సంతకాలు జరిగే ఉంటాయని ఈ వార్తా సంస్థ చెబుతోంది.

అయితే భారత పాకిస్తాన్‌లు ఎటువంటి ఒప్పందంపైనా సంతకాలు చేయలేదని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి హారోల్డ్ గ్రావిన్, కరాచీ వదంతులను ఖండిస్తూ నేడు వాషింగ్టన్‌లో ప్రకటించారు.

సింధునదీజలాల పంపిణీ తగాదా పూర్తిగా తేలిపోయేలోగా, ఉభయ దేశాల మేనూన్నికోరి, ఏదోఒకరకంగా తాత్కాలిక ఒప్పందం కుదరాలని ప్రపంచబ్యాంకు ఆదుర్దాగా ఉందని, ఇప్పుడే తాత్కాలిక ఒప్పందంకూడా ప్రపంచబ్యాంకు సద్భావంవల్ల పుడికిందని, కరాచీ వార్తాసంస్థ భోగట్టా.

పాకిస్తాన్‌కు సంబంధించి సంతకమటుకు, ఈ తాత్కాలిక ఒప్పందం బాగానే ఉందట.

ఈవార్తను అధికారులెవరూ ఖండించలేదని ఇంకా ఈ ఒప్పందాన్నిగురించి వారు రహస్యమే అందలేదని ఈవార్తాసంస్థ చెబుతోంది.

సోదరునిఅరెస్టుకైనా వెనుకాడలేదు

రాష్ట్రక్లెమమేతనకు ముఖ్యమని ఖుర్షే ప్రకటన

జమ్మూ, మార్చి 25: కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ బక్షీసులాం అహమ్మద్ ఇవాళ రాష్ట్రానికి సమకూరిన ఆదాయంగురించి మాట్లాడుతూ రాష్ట్రక్షేమమే తనకు ప్రధానమన్నారు.

రాష్ట్రక్షేమం దృష్ట్యా అవసరమని పించినచో తన సోదరుడైనా సరేఖుర్షే అబ్దుల్ హమీద్‌ను నిన్న శ్రీనగర్‌లో అరెస్టు చేయించానని ముఖ్యమంత్రి చెప్పారు.

"నాతమ్ముడి అరెస్టు విషయం, ప్రతిపక్షానికి చెందిన డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యులు అతిగా పట్టించుకొంటున్నారు. మహాభారతంలో శిఖండిలాగా నాతమ్ముడిని ఉపయోగించుకోవాలని వారుప్రయత్నిస్తుండటమే ఇందుకు కారణం ఇది చాలతప్పు" అని శ్రీ బక్షీ అన్నారు.

ముస్లిం దేశాలతో అమెరికా సంధి

శత్రుచర్య అని రష్యా ఖండన

మాస్కో, మార్చి 25: "ఇరాన్, టర్కీ, పాకిస్తాన్ దేశాలతో అమెరికా సైనిక ఒప్పందాలు జరుపుకొనడము, ఈ ఏర్పాట్లలో పాల్గొనడానికి బ్రిటన్ అంగీకరించడము సోవియెట్ యూనియన్‌పట్ల శత్రుత్వం ప్రదర్శించే చర్య" అని సోవియెట్ ప్రభుత్వం నేడు ప్రకటించినది.

శ్రీ హయగ్రీవాచారి ప్రభృతులపై చర్య

వరంగల్లుజిల్లా కాంగ్రెసు కార్యవర్గం సిఫార్సు

వరంగల్లు, మార్చి 21: వరంగల్లుజిల్లా కాంగ్రెసు కార్యవర్గం శ్రీ ఎమ్. ఎత్తిరాజారావు అధ్యక్షతన ఈ నెల 14 న జరిగింది. శ్రీయుతులు నూకల రామచంద్రారెడ్డి, ఇ. వెంకట్రాం నరసయ్య, కె. కేశవరెడ్డి, ఇ. లక్ష్మారెడ్డి, రావూరి వీరయ్య, మంథెన మల్లారెడ్డి, ఎమ్. వెంకట్రాములు, జె. మనోహరరెడ్డి గారలు సమావేశంలో పాల్గొన్నారు. శ్రీయుతులు టి. హయగ్రీవాచార్యులు, చేతి కేశవరెడ్డి, గోకా రామలింగంగారలు డెమొక్రాటిక్ పార్టీలో చేరరు కనుక వారిపై క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు తీసుకోవలసినదిగా ప్రదేశ్ కాంగ్రెసుకు సిఫార్సు చేశారు. జిల్లాలో కాంగ్రెసువారులపై కమ్యూనిస్టులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ఒక తీర్మానంలో ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఖమ్మంలో జరిగే రాజకీయమహాసభకు అధ్యక్షుడుగా అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు పేరు సూచించారు. అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీకి మళ్ళీ రాజకీయ మహాసభలలో సమర్పించవలసిన రు 1 లక్షలో ఖమ్మం జిల్లా వాటాగా గు 10 వేలు వసూలు చెయ్యాలని నిర్ణయించారు.

న్యాసాలాండ్‌లో తెల్ల జాతి హత్యకు కుట్ర

సాక్ష్యం వెల్లడిచేయవీలు కాదట

లండన్, మార్చి 25: శ్వేతజాతులను ఒక్కుమ్మడిగా హత్య చేయటానికి ఇటీవల న్యాసాలాండ్‌లో జరిగిన కుట్రకు ఉపాలంబకమైన సాక్ష్యాన్ని ప్రకటించటం సాధ్యంకాదని బ్రిటిష్‌వలస శాఖ మంత్రి శ్రీ అలెన్ లెన్నాక్స్ బాయిడ్ నేటిరాత్రి చెప్పారు. ఈ సాక్ష్యంలో చాలాభాగం రహస్య పద్ధాలద్వారా రాబటంవల్ల, దానిని వెల్లడించే వీలేదన్నారు. ఈ సమాచారం పంపినవారిని బహిరంగంగా రమ్మనటం అసాధ్యమని వీరు తెలిపారు.

ఈ కుట్రనుగురించి యదార్థాన్ని గురించి న్యాసాలాండ్ గవర్నరుకు నమ్మకం చిక్కిందనీ, ఇతరులనుకూడా ఒప్పించవలసి ఉంటుందనీ మంత్రి చెప్పారు.

దక్షిణ రొడీషియాలో పక్షపాత వైఖరితో వాసనాన్ని తెచ్చినందుకు నిరసనగా లేబర్, లిబరల్ పార్టీలకు చెందిన నందమంది పార్లమెంటు సభ్యులు గతరాత్రి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఆఫ్రికా పౌరులకు వ్యతిరేకంగా తెస్తున్న చట్టాలను అవటానికి, కామన్వెల్తు సంబంధాల సహాయ మంత్రి ఎరల్ ఆఫ్ హోమ్ పక్షంకట్టుకోవాలని వీరు సూచిస్తున్నారు.

కొత్తపేటకు ప్రత్యేక సివిల్ కోర్టు

ఏర్పాటు చేయవలసినదిగా విజ్ఞప్తి

అనపర్తి, మార్చి 22: రాజోలులో ప్రస్తుతం ఉన్న సివిల్ కోర్టుకు పర్యటించి కొత్తపేట ప్రజలకు ఇబ్బందిగా ఉన్నందువల్ల కొత్తపేటలో ప్రత్యేకంగా సివిల్ కోర్టును ఏర్పాటు చేయవలసినదిగా తూర్పుగోదావరిజిల్లా జనసంఘం సర్వసభ్యసమావేశం విజ్ఞప్తి చేసింది. సభకు శ్రీ జాంపూడి యజ్ఞనారాయణ అధ్యక్షత వహించారు.

ఈ సభల సందర్భంలో జరిగిన బహిరంగసభకు శ్రీ ద్వారంపూడి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. నాగపూరి కాంగ్రెసు సభల ఆమోదం పొందిన సమష్టి వ్యవసాయక్షేత్ర పథకాన్ని ఆంధ్రప్రదేశ్ జనసంఘం సంఘటనా కార్యదర్శి శ్రీ గోపాలరావు ఠాకూర్ నిశితంగా విమర్శించారు.

జనసంఘ నైరుసభకు శ్రీ ఈదర కొండలరావు అధ్యక్షత వహించారు. రైతుల సమస్యలకు శ్రీ వి. వి. రత్నం పరిరంచారు. శ్రీ కంగరెడ్డి గ్రంథాలయ నాట్యమండలి 'డిటెక్టివ్' అనే నాటికను ప్రదర్శించారు.

ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో పెద్దాపురం, రాజమండ్రి, అమలాపురం, మురమండ మొదలైన ప్రాంతాలకు చెందిన సుమారు వందమంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆ నాటి మధ్యాహ్నం జరిగిన ప్రతినిధులసభలో శ్రీయుతులు జాగరాజు, ఆర్. ఎస్. ప్రసాదిరావు, దిర్శా రామబ్రహ్మం, కె. సత్యనారాయణ, ఎస్. సీతారామమూర్తి, కె. సారంగపాణి, భ. వెంకటరత్నం, దొంతంశెట్టి వీరాజు, కొండలరావు మొదలైనవారు ప్రసంగించారు. బహిరంగసభలో సహకార వ్యవసాయ విధానాన్ని శ్రీ జాంపూడి యజ్ఞనారాయణ విమర్శించారు. సహకారవిధానానికి జనసంఘం వ్యతిరేకం కాదంటూ భూమిపై రైతులకుగల హక్కుల విషయంలో ప్రభుత్వం కలిపించుకోరాదన్నారు. జనసంఘం అవలంబిస్తున్న జాతీయ దృక్పథాన్ని శ్రీ గోపాలరావు ఠాకూర్ వివరించారు. కాంగ్రెసు ప్రభుత్వాల విధానాలను విమర్శించారు. పేర్లలో మాత్రమే ఈనాటి రాజకీయ పార్టీలలో తేడా కనిపిస్తున్నది కానీ, ఆశయాదర్శాలలో అన్నీ ఒకటేనని అనిపిస్తున్నదన్నారు. జనసంఘం కార్యక్రమాలనూ ఆశయాలనూ వివరించి, ఈపార్టీని బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన ఆంగ్ల ప్రసంగాన్ని తెలుగులోకి శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం అనువదించారు.

పాఠశాలల్లో హిందీకి ఇస్తున్న ప్రాముఖ్యం సంస్కృతానికి కూడా ఇచ్చే యేర్పాటు చేయవలసినదిగా ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. గోదావరివరదప్రమాదాల నివారణకు శాశ్వత యేర్పాట్లు చేయవలసినదిగా ప్రభుత్వాన్నికోరారు. చీరెలూ, ధోవతుల ఉత్పత్తిని పూర్తిగా చేనేత పరిశ్రమకుకేటాయించవలసినదిగాకోరారు. ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాల పథకాన్ని విమర్శించి, సేవాసహకార సంఘాల ద్వారా రైతులకు ఇతోధిక సహాయం అందించి, నిష్కృష్ట పంటలను పండించే కృషికి దోహద మివ్వవలసినదిగా కోరారు.

లక్నోలో పోలీసు కాల్పులు

హోలీ సంఘర్షణ ఫలితంగా

లక్నో, మార్చి 25: ఇవ్వాళ లక్నోలో హోలీపండుగ సంఘర్షణ ఫలితంగా పోలీసులు తుపాకులు కాల్పులకు దిగవచ్చింది. ఈ కాల్పులలో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. ఈ సంఘటన సందర్భంలో 46 మందిని అరెస్టుచేశారు. పరిస్థితి ఇప్పుడు అదుపులోవుంది.

ముద్రణా పరిశ్రమ

లఘుపరిశ్రమలజాబితాలో చేర్చే ఆలోచన

మధురై, మార్చి 25: జారణాపిలో ఏప్రిల్ 4 నుండి జరుగనున్న ముద్రాపకుల సమావేశంలో ముద్రణా పరిశ్రమను లఘుపరిశ్రమల జాబితాలో చేర్చేందుకు దానిని

బెంగుళూరు, మద్రాసు, హైదరాబాదు లకు మరల రాక.

మీ బాధలకు కవిరాజ్ దుర్గాదత్త శర్మ, వైద్య వాచస్పతిని సంప్రదించండి.

ఏలూరు, మైసూరు, హుస్సేన్, జావన్‌గెరె, సేలం, పాండిచ్చేరి, కడలూరు, కుంబకోణం, తంజావూరు, తిరుచిరాపల్లి, మధుర, తిరువల్వేలి, తిరువేంద్రం, క్విలన్, కొట్టాయం, అలప్పే, ఎర్నాకులం, త్రిచూర్, కాలికట్, పాలఘాట్ కోయంబత్తూరు మరికొన్నిచోటులనుండి మరల బెంగుళూరు, మద్రాసు, హైదరాబాదులకు వస్తున్నారు.

బెంగుళూరు: ప్రతినెల తిరుగు ప్రయాణం 27 (శు॥ 8—7-80) 28 వ తేది (ఉ॥ 7-80 నుండి మ॥ 12-80వరకు) మద్రాసు ఉడీలాండ్ హోటల్, నెం. 5 వంపంగి లాండ్ రోడ్ ఫోన్ : 2161.

మద్రాసు: ప్రతినెల తిరుగు ప్రయాణం 28 వ తేది శు॥ (4—7-80) 29 వ తేది (ఉ॥ 7-80 నుండి.11-00) ఉడీలాండ్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్. మైలాపూర్, ఫోన్ : 86461.

హైదరాబాదు: ప్రతినెల తిరుగు ప్రయాణం 29 వ తేది (శు॥ 4-0—7-80 వరకు) 30వ తేది (ఉ॥ 7-80 మ॥ 12-80) కాక్ మహల్ హోటల్ కింగ్ కోఠి రోడ్, ఫోన్ : 5591.

సరళములో చేరుటకు విశాలంలో జరిగెదరు. సమయం గమనించి త్రింది జబ్బుకు వారి అమూల్య సలహాపొందండి.

గుండెజబ్బు, అతిసారం, అజీర్ణ వ్యాధులు, మూలశంఖు, భగందరము, మతిభ్రమ, నరముల బలహీనం, రక్త దోషాలు, ఉబ్బసం, మూర్ఛ, శ్వేత కుష్ఠు, భేదకాలు, తుంటినొప్పులు.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి,

మచిలీపట్నం, ఆంధ్ర.

పి. ఎం. బి. ఇ. పరీక్షలు

పి. ఇ. డిగ్రీకి సమానమంగా కేంద్ర ప్రభుత్వమువారిచే రికగ్నైజ్ కాబడినవి. సివిల్, స్ట్రక్చరల్, మెకానికల్, మెరైన్ ఇంజనీరింగ్ శాఖలకు అనుభవజ్ఞులైన 15 గురు ఇంజనీర్లు ప్రొఫెసర్లచే (ప్రొఫెషనల్, (స్టూడెంట్ సిస్) ఎ.ఎం.బి.ఇ. సెక్షన్ ఎ.బి. పరీక్షలకు అటెండెన్స్, థియరిటికల్ బోధన, ప్రాక్టికల్ శిక్షణలు కాలేజి పి. యు. సి. లకు ఇంటర్ లేక సమాన పరీక్ష పాస్ అయినవారికి, బి.ఏ. లేక బి.ఎస్.సి. లకు క్రమముగా 4, 3, 2 సంవత్సరాలు. ఈ సం॥ పరీక్ష బ్రాంచివారు చేరవచ్చును. ప్రవేశములు 15-4-59 నుండి ప్రారంభము. వివరములకు 25 న. పైసల స్టాంపులతో ప్రిన్సిపాల్‌కు వ్రాయవలెను. ఎన్. జి. జ్ఞానప్రకాశం, ఎం.ఇ., ఎ.ఎం.బి.ఇ., మాస్టరింగ్ ఇంజనీరింగ్ (రి) ప్రిన్సిపాల్.



శ్రీ ధన్వంతరి ఆయుర్వేద వైద్య గురుకులాశ్రమం (తణుకు) చతుర్థ వార్షికోత్సవ, స్నాతక, పండితసన్మాన వైజ్ఞానికసభలు ఏలూరులో ఈ 15 న జరిగినవి.

ఢిల్లీకి తారాసింగ్ రాక

సిక్కు ప్రజల ఘనస్వాగతం

న్యూఢిల్లీ, మార్చి 26.: అకాలీదళం నాయకుడు మాస్టర్ తారాసింగ్ ఆనందపూర్ నుండి కారులో యీ సాయంకాలం ఇక్కడికి వచ్చారు. దారిపొడవునా 15 వేలమంది సిక్కు స్త్రీలు, పురుషుల ఘనంగా స్వాగతమిచ్చారు.

సీస్‌గంజ్ గురుద్వారా కమిటీ ప్రార్థన చేయాలని మాస్టర్ తారాసింగ్ సంకల్పించుకున్నారు కాని, అక్కడ జన సమూహం విపరీతంగా ఉండటంచేత, ఆ సంకల్పాన్ని విరమించుకున్నారు. బయటినుంచే చేతులు మోడ్చి నమస్కరించి వెళ్ళిపోయారు.

ఢిల్లీలో ఉండగా, తన హిందూ మహాసభ అధ్యక్షుడైన రాజసింగ్‌ను, ఆంగ్లో-ఇండియన్ నాయకుడైన ఫ్రాంక్ ఆంథోనీని, మిస్. ఎం. కుంజ్రాని కలుసుకొని పంజాబులో గురుద్వారాల నిర్వహణలో ప్రభుత్వం ఎలా జోక్యం పెట్టుకుంటున్నదీ వివరించి వారిచలహా తీసుకుంటానని తారాసింగ్ చెప్పారు.

ముందు మీ కర్తవ్యమే మీ టని అడగ్గా, మార్చి 27-వ తేదీనాటి అకాలీదళ కార్యవర్గం సమావేశమై నిర్ణయిస్తుందని, ఏమైనా సిక్కులు లొంగిపోవడం కల్ల అని మీరు నిశ్చయంగా నమ్మవచ్చని అయన సమాధానం చెప్పారు.

ప్రభుత్వ ప్రమేయం

చండీఘర్, మార్చి 24: సిక్కు గురుద్వారాల నిర్వహణలో ప్రభుత్వ ప్రమేయాన్ని గురించి తాను చేసిన ఆరోపణలను ఋజువు చేయటానికి సిద్ధంగా ఉన్నానని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ చెప్పారు.

ఈ విషయంలో యిక్కడుండు ఏ విధమైన చర్య తీసుకోనేది అకాలీదళ కార్యవర్గం శుక్రవారంనాడు ఢిల్లీలో సమావేశమై ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తుందని వివరించారు.

ఈ వివాదంలో శ్రీ నెహ్రూ మధ్యవర్తిత్వానికి తాను అంగీకరించేది లేదన్నారు.

మాల్దీవులసమస్య

ఇక లండన్‌లో చర్చలు

కొలంబో, మార్చి 26: మాల్దీవుల ప్రభుత్వానికి, బ్రిటిష్ ప్రభుత్వానికి ఉభయదేశాల సంబంధ బాధ్యతలను గురించి, ఇంతవరకూ కొలంబోలో జరుగుతున్న చర్చలు, ఇక లండన్‌కు మారుతాయని, కొద్దిరోజులలో ఈ చర్చలు అక్కడ కొనసాగుతాయని మాల్దీవియన్ వర్గాలద్వారా ఇవాళ తెలిసింది.

నవంబరు నెలలో, మాల్దీవుల ప్రభుత్వ ప్రతినిధివర్గం లండన్ వెడుతుంది. చర్చలకు ప్రాతిపదికగా తగిన సన్నాహాలు చేయడానికని, న్యాయశాస్త్ర నిపుణుడు శ్రీ వి. పి. నాదర్ ఈ రాత్రి లండన్ వెళ్లారు.

ఇక్కడ బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులకోసం వచ్చియున్న బదునారు మంత్రులలోను, ముగ్గురు నిన్న రాత్రి ఫిడలో మాలేకు వెళ్ళారు. దక్షిణ దీవులలో తిరుగుబాటువల్ల ఏర్పడిన క్లిష్టపరిస్థితులను తక్కువ చేయడానికి వీరు ప్రయత్నిస్తారు. ఈ దీవులలో ఒక డాంట్లో, బ్రిటిష్ కొత్తగా కడుతున్న విమానాశ్రయం, బాబాపు మూర్తి అయి కట్టే.

ఇక్కడ ఉండిపోయిన తదితరులు ఇద్దరు మాల్దీవియన్ మంత్రులు, మాల్దీవుల ప్రభుత్వ ప్రతినిధివర్గంలో సభ్యులుగా లండన్ వెళ్లవచ్చునని, సింహళంలోని మాల్దీవుల ప్రభుత్వ ప్రతినిధి అహమ్మద్ జాకీబాబా ఈ ప్రతినిధి వర్గంలో ఉంటారని తెలుస్తోంది.

క్రితం జనవరినుంచీ, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులకు మాల్దీవుల ప్రభుత్వ ప్రతినిధులకు ఇక్కడ చర్చలు సాగుతున్నాయి. ఈ దీవులలో తిరుగుబాటుకు కేవలం బ్రిటన్‌దే బాధ్యత అనీ, ఈ తిరుగుబాటును రెచ్చగొట్టింది బ్రిటన్‌యేనని మాల్దీవుల ప్రభుత్వం ఆరోపించడంతో ఈ చర్చలు క్రితంవారం నుంచీ నిలచిపోయాయి.

అయితే, చర్చలు కొనసాగించడానికి ఎవరిమటుకువారు సిద్ధంగా ఉన్నట్లు ఉభయ ప్రభుత్వాలు వెల్లడించాయి.

నిమ్ టూత్ పేస్ట్

వేపలోని ముఖ్య గుణములను కలిగిన టూత్ పేస్ట్ ఇదొక్కటే— పండ్లకు చిగుళ్ళకు అతి విలువైనది!

"నిమ్ నిలువ" పౌడర్, లోషన్ వారికి సంబంధించును.

ప్రత్యేక "మార్గో సోప్" తయారుచేయు "కలకత్తా కెమికల్" వారు తయారు చేసినది.

CF-47L61-55

దక్షిణ ఇండియా ఆఫీసు
5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

కృష్ణాజిల్లా రెవెన్యూశాఖ సిబ్బంది వార్షిక క్రీడలు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

బందరు, మార్చి 28: కృష్ణాజిల్లా రెవెన్యూశాఖ ఉద్యోగుల వార్షిక క్రీడల పోటీలలో కలెక్టర్ కార్యాలయంజట్టు ఛాంపియన్‌షిప్ షీల్డ్ గెలుపొందారు.

గత పాయంకాలం కలెక్టరు కార్యాలయం ఆవరణంలో జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ పి. పి. గంగోపాధ్యాయ అధ్యక్షత వహించి, వివిధపోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. తరువాత వైజ్ఞానిక విశేష ప్రదర్శనం జరిగినది. రెవెన్యూ సిబ్బంది 'వైజాహిళం' ఏకాంకనాటిక ప్రదర్శించారు. కలెక్టరు పెర్సనల్ అసిస్టెంట్ శ్రీ సింహాద్రి వందనసమర్పణ చేశారు.

ఆయా పోటీలలో మొదటి రెండు స్థానాలు ఆక్రమించినవారు:

టెన్నిస్ డబుల్స్—1. వి. వి. ఎస్. ఆర్. శర్మ, వి. జాగేశ్వరరావు, 2. డి. వి. ఎల్. నరసింహమూర్తి, పి. వరదరాజులు.

టెన్నిస్ సింగిల్స్—1. డి. వి. ఎల్. నరసింహమూర్తి, 2. వి. వి. ఎస్. ఆర్. శర్మ.

బాడ్మింటన్ మిక్స్—1. గుడివాడ జట్టు (డి. ఇమాన్యుయల్, పి. రంగారావు, పి. రామమోహనరావు, టి. వెంకటేశ్వరరావు, వి. సుదర్శనరావు). 2. కలెక్టర్ కార్యాలయంజట్టు (పి. రాజారావు, ఎస్. వి. ఆర్. జి. యస్. సధానియల్, ఎస్. మూర్తి, ఎస్. ఎమ్. ఎస్. బాబులు.)

బాడ్మింటన్ డబుల్స్—1. ఎస్. ముఖర్జీ, పి. సుబ్రహ్మణ్యం, 2. ఎస్. ఎ. శేషారావు, బి. రామచంద్రరావు.

తరుగంగం—1. కాదర్ బేగ్. 2. వి. సీతాపతిరావు.

కారమ్స్ సింగిల్స్—1. ఎస్. వెంకటేశ్వరరావు. 2. టి. ప్రకాశరావు.

కారమ్స్ డబుల్స్—1. టి. వి. సింగ్, ఎస్. సత్యనారాయణ. 2. ఎస్. కోటేశ్వరరావు, వి. సీతాపతిరావు.

వాలీబాల్—1. ప్రణాళిక శాఖ జట్టు (ఎల్. ప్రసాదరావు, డి. వి. ఎల్. నరసింహమూర్తి, ఎస్. మర్రా ప్రసాదరావు, జి. జాగేశ్వరరావు, కె. హెచ్. నారాయణరావు, ఠాకూర్ సింగ్).

2. నూజివీడుజట్టు (వి. కామ్యూల్ జాన్, ఎమ్. వి. ప్రభాకరరావు, టి. వెంకటేశ్వరరావు, ఎస్. ఎ. వి. దత్తు, టి. రమణయ్య, మహమ్మద్ పాషా).

రింగ్ టెన్నిస్ డబుల్స్—1. టి. రమణయ్య, పి. నారాయణరావు. 2. పి. ఆర్. మోహనరావు, వి. రామచంద్రరావు.

రింగ్ టెన్నిస్ సింగిల్స్—1. టి. రమణయ్య. 2. ఎస్. ముఖర్జీ.

చిత్రలేఖనం:

తెలవర్ణచిత్రం— జి. శేషాచలపతి.

బ్లాక్ అండ్ వైట్—1. పి. వి. రావు. 2. జి. శేషాచలపతిరావు.

వాటర్ కలర్స్—పి. పి. రావు.

సంగీతం:

సుగమ్—1. వి. వి. ఎస్. ఆర్. శర్మ 2. శ్రీమతి ఎస్. పరిపూర్ణ.

శాస్త్రీయం—1. వి. వి. ఎస్. ఆర్. శర్మ. 2. శ్రీమతి ఎస్. పరిపూర్ణ.

వాయిద్యం—1. ఎస్. వి. ముఖర్జీ, పార్టనర్ 2. ఎస్. ఎ. ఖాదర్.

ఉదకమండలం ఫుట్‌బాల్ ఫైనల్

ఉదకమండలం, మార్చి 25: ఉదకమండలం రెయిడర్స్ ఫుట్‌బాల్ టూర్నమెంటు ఫైనల్ రెండవసారి నేడు బెంగుళూరు ఎమ్. ఇ. జి. జట్టుకు, మద్రాసు దక్షిణరేల్వే ఎథ్లెటిక్ సంఘం జట్టుకు జరిగినపోటీ తిరిగి డ్రా అయినది. ఉభయపక్షాలవారు చెరిరెండు గోల్సు చేశారు.

బందరు క్రికెట్ పోటీ

బందరు, మార్చి 28: బందరులో జరిగిన క్రికెట్ పోటీలో గోడుగుపేట క్రికెట్ క్లబ్ జట్టు 52 పరుగులతేడాతో బందరు లేఖ ఇన్యూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయీస్ క్లబ్‌ను ఓడించినట్లు మార్చి 22 నాటి 'ఆంధ్రపత్రిక'లో ప్రచురించబడినది. ఈ సందర్భంలో ఎల్. ఐ. సి. ఎంప్లాయీస్ క్లబ్ కార్యదర్శి ఇలా తెలియపరచుతున్నారు:

"ఈ పోటీ డ్రా అయినది.

స్కోరు వివరాలు:

గోడుగుపేట క్రికెట్ క్లబ్—128 (పి. పి. ఆర్. వి. గోపాల్ 71, వి. విశ్వేశ్వరరావు 28).

ఎల్. ఐ. సి. ఎంప్లాయీస్ క్లబ్—9 వికెట్లకు 76 (ఆర్. రామమూర్తి 18; వి. పి. ఆర్. పి. గోపాల్ 15 పరుగులకు 7.)"

కేరళ ప్రభుత్వంపై ప్రతిపక్షాల ఉద్యమం

ఎర్నాకులం, మార్చి 25: ఆంధ్ర విద్యార్థి కొనుగోలులో 'అవి నీతి'పట్ల ఆగ్రహం తెలిపేందుకు ఏప్రిల్ 5 న కేరళ రాష్ట్రమంతటా సభలు జరిపి తీర్మానాలు చేయాలని కాంగ్రెస్, పి. ఎస్. పి, ముస్లిం లీగ్ పక్షాలకు చెందిన కార్యచరణసంఘం ప్రజలను కోరింది.

రాష్ట్ర ప్రభుత్వంపై సాగించదలచిన ఈ ఆందోళన, ఆరంభంలో సభలు జరపడం, తీర్మానాలు చేయడం ఇంకా పరిమితమై ఉంటుందని, ప్రజాభిప్రాయాన్ని బట్టి తరువాత కార్యక్రమం నిర్ణయమౌతుందని కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. ఎ. బావాదరమీనన్ చెప్పారు.

ప్రతిపక్షాలు కమ్యూనిస్టులను వ్యతిరేకించడమే పనిగా పెట్టుకొని గుడ్డిగా వ్యవహరిస్తున్నాయని, ఏప్రిల్ 5 న రాష్ట్రంలోని కమ్యూనిస్టు సంఘాలన్నీ సభలు జరిపి ప్రజాస్వామ్య శక్తి సమీకరణకు పునరంకితం కట్టుకోవాలని, కేరళ ప్రభుత్వపు నిర్మాణ కార్యక్రమాలు జయప్రదమయ్యేటట్లు చేయాలని కేరళ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశించింది.

ఏప్రిల్ 5 కు, కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అవుతుంది.

సహజీవనానికి ప్రత్యామ్నాయం

నిర్మూలనమేనని రాష్ట్రపతి స్పష్టీకరణ

పూనాయ్, మార్చి 24: సహజీవనానికి ప్రత్యామ్నాయం నిర్మూలనమేనని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, నేడిక్కడ స్పష్టంచేశారు.

ఉత్తర వియత్నాంలోని అరు విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో మాట్లాడుతూ, నేటి ప్రపంచంలో నిర్మానాత్మకమైన సహకారానికి అహింసా మార్గం ఒక్కటే తరగోపాయమనీ యీ అహింసకు, సహజీవనానికి ప్రత్యామ్నాయం నిర్మూలనమేనని రాష్ట్రపతి తెలియజేశారు.

"తన రోజున దీపాలు మసకమసకగా కనిపిస్తున్నాయి. అహింసను గూర్చి చేసే విజ్ఞప్తి కాలాన్ని బట్టి చాలా మందికి రుచించకపోవచ్చు. అయితే నా దృష్టిలో మాత్రం, సత్యాహింసల్లో తిరిగి విశ్వాసాన్ని కుదురుగొల్పడానికి యిదే ప్రధాన కారణము' అని డాక్టర్ ప్రసాద్ చెప్పారు.

రాష్ట్రపతి ఉత్తరవియత్నామ్ పర్యటన నేటితో అయ్యింది. వీరు రేపు లావోస్‌కు బయలుదేరి తున్నారు.

పారిశ్రామిక, వ్యాపారపరంగా లలో ఉత్తర వియత్నామ్ సాధించిన అభివృద్ధిని, రాష్ట్రపతి, యీ ఉదయం కొద్దిగా చూచారు.

హోవియట్ వస్త్ర పారిశ్రామిక నగర శివార్లలో కొలంబో ప్రత్యేక ఇంజనీరింగ్ కర్మాగారాన్ని వీరు చూచి వచ్చారు. ఇది యంత్ర పరికరాలను ఉత్పత్తి చేస్తుంది.

క్రిందటి పంటకాలంలో అన్ని గ్రామాలకంటె ఎక్కువ ధాన్యాన్ని పండించిన ఒక గ్రామానికి రాష్ట్రపతి వెళ్లారు. వర్షంమూలంగా రోడ్డు బురద కావటంవల్ల వీరు ఊళ్లోకి వెళ్లలేక పోయారు. గ్రామస్థులు, తాము పండించిన కూరగాయలు, ఫలాలతో బాటు ఒక గేదెను, కొన్ని కాటాకు టోపీలను వీరికి బహూకరించారు. రాష్ట్రపతి ఒక టోపీ పెట్టుకొనేసరికి ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ఉత్తరవియత్నాం ప్రధాని శ్రీ ఫాన్ వాన్ డాంగ్ రాష్ట్రపతి గౌరవార్థం నగరాత్రి విందు చేశారు.

పాకిస్తాన్ ఉద్యోగుల శీల పరిశీలన

కరాచి, మార్చి 25: పాకిస్తాన్ స్వతంత్ర మైనప్పటినుండీ ప్రభుత్వోద్యోగుల నడత, శీలంగూర్చి పరిశీలించటానికి వీలుగా పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ ఇవ్వాళ ఒక వుత్తర్వు జారీచేశారు.

ఈ వుత్తర్వు ననుసరించి ఉద్యోగుల నేర విచారణకు ప్రత్యేకంగా న్యాయస్థానాలను అధ్యక్షుడు ఏర్పాటు చేయవచ్చును. ఈ న్యాయస్థానాల తీర్పులపై ఏ కోర్టుకు అధికారం వుండదు.

నేరస్థుడుగా రుజువైన వ్యక్తిని ఈ శిక్షకు గురిచేసి ఉద్యోగంనుండి తొలగించటమేగాక వారినుండి ప్రజలకు సంక్రమించిన సమస్తాన్ని కాజేస్తారు.

ఓడియన్ - (మద్రాసు)

రోజూ శు॥ 5, రాత్రి 9-15 ల కన్నా నేడు శుక్రవారం 27-3-59 తేదీ ఉ॥ 10 గంటలకన్నా,
రేపు శనివారం 28వ తేదీ ఉదయం 10 గంటలకన్నా,
17 వ విజయవంతమైన వారం
7 కోట్ల భారం వ్యయంతో
సినిమా స్కోప్ డిమిల్లే యొక్క తీయబడిన
ది టెన్ కమాండ్‌మెంట్స్
విశ్వవిఖ్యాత చరిత్ర పెన్నిధి బైబిల్ పవిత్ర గ్రంథం ఆధారం.
రేట్లు: రు. 3 15, 2-62, 1-31, 1-07.
అన్ని ఆటలకు టిక్కెట్లు అమ్మబడును.
రాత్రిఆట తర్వాత ట్రాన్స్‌పోర్టుగలదు.

క్రొత్త చిత్రం, నేడే ప్రారంభం

సెలెక్ట్ - మద్రాస్

రోజూ మ॥ 3; శు॥ 6-15 : రా॥ 9-30

గొప్ప పౌరాణిక చిత్రం

'హరిశ్చంద్ర'

సాహులామోదక్, సులోచన, చేతన్‌కుమార్.

దైర్యశాలి: తీరూశాయి శేషాంబ.

జనరల్ ఫిల్మ్ విడుదల

కిర్లోస్కర్

ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్

కిర్లోస్కర్ పంపింగ్ సెట్లు, ఇరిగేషన్, వ్యవసాయమునకు పరిశ్రమలకు విరివిగా ఉపయోగించబడి శుభ్రపరముగా పనిచేయుచుండుటయే వాటి ప్రాధాన్యమునకు కారణము. అందమైన కాంతియ సర్వతోముఖ కయాతి చేసిన సమానాగరిగి ఎండ్ల బరువుకి ఎటువంటి లాభంలేకుండా శ్రమలేకుండా పనిచేస్తాయి. నిర్వహించుట సులభం, చవక పరచనం. మీ అవసరాలకు సరిపోయే సైజులో తీసుకొని పని ఎక్కువ పంపుచు పండించండి.



కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి (పూనా జిల్లా)

ఆంధ్రప్రదేశ్ ప్రధానపట్టణంలోని డిపో సేల్సు ఆఫీసు: మెసర్సు కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 4-5, దుర్గాభవన్, 111, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు

విశాలాంధ్ర అంతటా విజయవంతంగా నడుస్తున్న 4 వ. వారం

సుజనా వారి

సతి తులసి

దర్శకత్వం: వి. మధుసూదనరావు...

....నిర్మాతలు....
పి. శ్రీరామమూర్తి
సి. గౌరీ కుటుంబరావు

చక్రవర్తి సంగీతం

BARANI

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St, Madras-1. Editor: K. Samba Murti